TIMES OF VARTHA (19-07-2025)_times of varha main (13-2).qxd 7/19/2025 6:52 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ శనివారం, 19 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 356 పేజీలు 08 వెల : 6/-




## నీళ్లు బాబుకు..నిధులు రాహుల్‌కు..

- బెనకచర్ల విషయంలో కేంద్రం ముందుకు రావాలి
- టెన్నుల కొద్ది కేసులు పెట్టినా.. ఆధారం దొరికిందా?
- సీఎం అంటూ రేవంత్‌పై కేటీఆర్ ఆగ్రహం
- ఇెప్పుడు ఎన్నికలు జరిగినా 100 సీట్లు మావేనంటూ కార్యకర్తల సమావేశంలో వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నీళ్లు చంద్రబాబుకు.. నిధులు రాహుల్‌కు.. తెలంగాణ ప్రజలకు బూడిదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన పాలనపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ హయాంలో ప్రతీది నిర్వీర్యం అయిందన్నారు. బనకచర్ల విషయంలో తెలంగాణ ప్రయోజనాలు తాకట్టుపెడితే బీఆర్ఎస్ ఊరుకోదని తెలిపారు. 1968 టీఎంసీల నికర, 1950 టీఎంసీల మిగులు జలాలను తేల్చాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్ర వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వివరాలు కేటీఆర్ మాటల్లోనే.. గుంపు మేస్త్రీ నోట్లో నుంచి కంపు తప్ప.. నికృష్టపు మాటలు తప్ప.. ఏమీ రావు అని తేలిపోయింది. ఒకరోజు ఫోన్ ట్యాపింగ్, మరో రోజు ఫార్ములా ఈ, ఇంకోరోజు డ్రగ్స్, కాదంటే కాళేశ్వరం, లేదంటే కేసీఆర్.. 20 నెలల్లో ఈ రాష్ట్రముఖ్యమంత్రిగా ఉన్న ఆయన కేసీఆర్ జపం చేయటం, డైవర్షన్ ట్యాక్టిక్స్, హెడ్‌లైన్, డెడ్‌లైన్ మేనేజ్‌మెంట్ తప్ప చేసిందేంది. ముఖ్యమంత్రై రెండేండ్లయింది. మీ వల్ల వీసమెత్తయినా లాభం పొందిన మనిషిని గానీ, వర్గాన్ని గానీ చూపెడుతారా..? రేవంత్‌రెడ్డి వల్ల బాగా లాభప డింది ఎవరయ్యా అంటే చిల్లర గాసిప్స్ వెబ్‌సైట్లు, యూట్యూబ్ చానళ్లు, దిక్కుమాలిన థంబ్‌నేల్‌ను నడుపుకునే కొందరు మాత్రమే.. 20 నెలల్లో టన్నుల కొద్దీ కేసులు పెట్టిండు.. గుండుపిన్నంత ఆధారం దొరికిందా? తప్పు చేస్తే కదా.. భయపడటానికి.. మేము ఏమి తప్పు చేయలేదు కాబట్టే.. దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్ష పెట్టన్న.. మొదటి రాజకీయ నాయకున్ని నేనే. ఓటుకు నోటు కేసులో డబ్బులు తీసుకోలేదు.. ఇవ్వలేదని.. లై డిటెక్టర్ దగ్గర చెప్పే దమ్ము నీకుందా..?" అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఈమధ్య ఇదిగో పులంటే.. అదిగో తోకనేలా ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం నడుస్తోందని కేటీఆర్ అన్నారు. ఈ హీరోయిన్, ఆ హీరోయిన్, ఈయన డ్రగ్గులు వాడాడు.. ఆయన డ్రగ్గులు వాడాడు.. ఒక్కడంటే ఒక్కడు ఈ ప్రభుత్వంలో వ్యక్తిగానీ, అధికారిగానీ చెప్పారా అని నిలదీశారు. ఫలానా ఆయన ట్యాపింగ్ చేశాడని ఎవరైనా చెప్పారా? ఏంటీ న్యూసెన్స్ అని ప్రశ్నించారు. అర్ధరాత్రిపోయి నేను లోకేశ్‌ను కలిశానంట..! తాము ఏది చేసినా బాజాప్తుగా చేస్తామని, బేజాప్తుగా చేయాల్సిన కర్మ లేదని కేటీఆర్ అన్నారు. లోకేశ్ ఏమైనా అంతరాష్ట్ర దొంగనా? నీలెక్క సంచులు మోసినోడా? అని సీఎంను ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు. లోకేశ్‌ను కలవలేదు..

మిగతా 8లో..

## రాబోయే రెండున్నరేళ్లలో

# 41 వేల కొలువుల భర్తీ

- కేసీఆర్ బావిలో దూకినా, పెట్రోల్ పోసుకుని అంటించుకున్నా అభివృద్ధి ఆగే ప్రసక్తే లేదు
- రాబోయే రెండున్నరేళ్లలో మరో 41 వేల కొలువుల భర్తీ
- వర్గీకరణతో ఉపకులాల బిడ్డలకు మెడిసిన్, ఇంజనీరింగ్ సీట్లు
- పాలమూరు ప్రాజెక్టులకు డిసెంబరు 9లోపు నిధుల మంజూరు
- కొల్లాపూర్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




పాలమూరు బిడ్డనైన తాను పదేండ్ల వరకు సీఎంగా ఉండడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. "కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. ప్రతిపక్షంలో కూర్చోవాలి. మేం చేసే మంచి పనుల గురించి చెబుతుంటే నువ్వు కుమిలి కుమిలి ఏడవాలి. అందుకే ఆయన్ను అసెంబ్లీకి పిలుస్తున్నాం" అని చెప్పారు. కేసీఆర్ కడుపులో మంట పెట్టుకొని కళ్లల్లో నీళ్లు కారుస్తున్నాడని, కడుపులో విషం ఉంటే ఆరోగ్య సమస్యలు వచ్చి ఆస్పత్రిపాలు కావాల్సి వస్తుందని విమర్శించారు. కడుపులో విషం ఉంటే కోసి తీసివేస్తారని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని జటప్రోలులో 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి శుక్రవారం సీఎం శంకుస్థాపన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 3,52,635 మంది మహిళలకు రూ.344 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. అనంతరం జరిగిన 'ప్రజా పాలన - ప్రగతి బాట' బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కేసీఆర్ శాపగ్రస్తుడని, బావిలో దుంకినా.. పెట్రోల్ పోసుకొని అంటించుకున్నా తెలంగాణ అభివృద్ధిని ఆపలేరన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం నిరుద్యోగ యువకులు ప్రాణ త్యాగాలు చేశారని, రెండు లక్షల కొలువులు ఖాళీ ఉంటే కేసీఆర్ తన ఇంటినిండా కొలువులు ఇచ్చుకున్నాడే తప్ప నిరుద్యోగులను పట్టించుకోలేదని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని, వచ్చే రెండున్నర ఏళ్లలో 41 వేల కొలువులు భర్తీ చేసి లక్ష ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. "నల్లమల బిడ్డ సీఎం అయినందుకు దుఃఖం వస్తుందా!? 40 ఏళ్ల నుంచి కొట్లాడుతున్న మాదిగ ఉప కులాలకు వర్గీకరణ చేసినందుకు దుఃఖం వస్తోందా!? వర్గీకరణతో ఆ ఉప కులాల బిడ్డలు చాలా మందికి మెడిసిన్‌లో, ఇంజనీరింగ్‌లో సీట్లు వచ్చాయి. వారి కళ్లలో సంతోషం చూశాను. గత ప్రభుత్వంలో ముదిరాజులు చేపలు పట్టుకోవాలి.. మాదిగలు చెప్పులు కుట్టుకోవాలి.. గొల్ల కురుమలు గొర్లు కాయాలనే విధంగా పథకాలు అమలు చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ వర్గాల పిల్లలను చదివించాలని.. కలెక్టర్లను చేయాలని.. వారిని డాక్టర్లు, ఇంజనీర్లను చేయడం కోసం పని చేస్తుంది. ఇది మా ప్రభుత్వ విధానం" అని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నీరు లేక పాలమూరు ఎడారిగా మారిందని, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లు సీఎంగా ఉన్న

మిగతా 8లో..

## నటుడు ఫిష్ వెంకట్ కన్నుమూత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్ (53) కన్నుమూశారు. మూత్రపిండ సంబంధిత వ్యాధితో గత కొంతకాలంగా బాధ పడుతున్న ఆయన శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. రెండు కిడ్నీలూ చెడిపోవడంతో డయాలసిస్ కోసం కుటుంబ సభ్యులు ఆయన్ను కొన్ని రోజుల కిందట ఆస్పత్రిలో చేర్చారు. రెండు కిడ్నీలు మార్పిడి చేయాలని వైద్యులు తెలిపారని ఆయన కుమార్తె ఇటీవల మీడియాకు వెల్లడించిన విషయం తెలి సిందే. వైద్యసేవలు పొందలేని దీనస్థితిలో ఉన్నా మని, దాతలు ఎవరైనా సాయం చేయాలని ఆమె కోరారు. ఇంతలోనే ఆయన మృతి చెందడం విచారకరం. వెంకట్ వందకు పైగా చిత్రాల్లో హాస్య నటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినీప్రియులను అల రించారు. ఆది, దిల్, బన్నీ, అత్తారింటికి దారేది, లక్ష్మీ, చెన్నకేశవరెడ్డి, గబ్బర్‌సింగ్, డీజే టిల్లు, కింగ్, డాన్ శీను, మిరపకాయ్, దరువు, సుప్రీమ్ తదితర హిట్ చిత్రాల్లో నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన చివరి చిత్రం 'కాఫీ విత్ ఏ కిల్లర్'. వెంకట్ అసలు పేరు మంగిలపల్లి వెంకటేష్. ఆయన స్వస్థలం మచిలీపట్నం. తొలుత ఫిష్ వెంకటేశ్‌గా పిలిచేవారు. నటుడు అయ్యాక ఆయన పేరు ఫిష్ వెంకట్‌గా మారింది.

## బనకచర్ల రేపటి తెలంగాణకు నష్టం

గోదావరిలో అదనపు నీళ్లుంటే.. తెలంగాణ వాటా తేల్చాలి

విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో పునఃపరిశీలన జరగాలి

మాజీమంత్రి హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



బనకచర్ల ప్రాజెక్టు రేపటి తెలంగాణకు నష్టమని, రాష్ట్ర హక్కులను తాము కాపాడుకుంటామని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు చెప్పారు. సిద్దిపేటలోని విపంచి కళానిలయంలో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులను ఆయన శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. గోదావరి నీళ్లను బనకచర్ల వద్దకు తీసుకెళ్లి రాయలసీమ ప్రాంతానికి లిఫ్టు, టన్నెల్ ద్వారా అందించే ప్రాజెక్టే జీబీ లింక్ అని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు 968 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు కేటాయిస్తూ బచావత్ ట్రిబ్యునల్ 1980లో గెజిట్ విడుదల చేసినట్లు తెలిపారు. తెలంగాణకు 968 టీఎంసీలు కేటాయించడం తప్పు అని, అక్కడ నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అనుమతులు రద్దు చేయాలని సీఎం చంద్రబాబు, మాజీ సీఎం జగన్ కేంద్రానికి ఉత్తరాలు రాశారని గుర్తుచేశారు. సముద్రంలో కలిసిపోతున్న నీరు తీసుకుంటామంటున్న మీరు, తెలంగాణ ప్రాజెక్టులకు ఎందుకు అడ్డు చెప్తున్నారని ప్రశ్నించారు. ఆంధ్ర, తెలంగాణ విడిపోయిన తర్వాత, రెండు రాష్ట్రాల్లో విభజన చట్టం ప్రకారం పునః పరిశీలన జరగాలే తప్ప, బనకచర్లకు 200 టీఎంసీలు తీసుకుపోతామంటే ఎలా? అంటూ ప్రశ్నించారు. గోదావరిలో అదనంగా నీళ్లుంటే తెలంగాణకు రావాల్సిన వాటా ఎంతో తేల్చాలని డిమాండ్ చేశారు. గతంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సంవత్సరానికి రూ. 5 కోట్ల నిధుల కేటాయింపు ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. చిన్నకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాసతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మన ఊరు- మన బడి కార్యక్రమాన్ని ఆపేసిందని, అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్నా ఒక్క తరగతి గదిని కూడా నిర్మించలేదన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేస్తాం : మంత్రి సీతక్క

ఆడబిడ్డలకు అండగా ప్రజా ప్రభుత్వం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



మహిళలు లేకుంటే సమాజమే లేదని, రాష్ట్రం లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ఫ్ అధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళల ఆర్థికా భివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళలు సరికొత్త ఆలోచనలతో నూతన వ్యాపారాలు చేపట్టి అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళలు తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవాలని ఆ ఆలోచనలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలకు పొదుపు సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని, ప్రతి ఒక్కరు మహిళా సంఘాలలో సభ్యులుగా ఉండాలని తెలిపారు. మహిళలు లేకుంటే సమాజం లేదని, ఆనాటి తరం ఉక్కు మహిళా ఇందిరమ్మ పాకిస్థాన్ ను గజ గజ వణికించిందని స్పష్టం తెలిపారు. ఇందిరమ్మ మహిళా సంఘంలో సభ్యులుగా వుండడం వల్ల వడ్డీ లేకుండానే బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పేదరికం వుండొద్దు అంటే మహిళాల చేతిలో ఎప్పుడూ డబ్బులు ఉండాలని భావించిన ప్రభుత్వం రాష్ట్ర రాజధాని శిల్పా రామంలో రూ.300 కోట్లు తో నిర్మించిన స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## నా చొరవతోనే సిఎంల భేటీ

బనకచర్లపై ఎపి సిఎం చంద్రబాబు లేఖ రాయడంతో

సమస్యను ప్రధాని మోడీ, జలశక్తి మంత్రి దృష్టికి తీసుకెళ్లా

వివాదాల పరిష్కారానికే ఇద్దరు ముఖ్యమంత్రులను చర్చలకు ఆహ్వానించాం

యాదగిరిగుట్టకు రూ.330 కోట్లతో ఎంఎంటిఎస్ విస్తరణ : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



గతంలో బిఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి ఆంధ్ర ప్రదే శ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రగతి భవన్‌కు ఆహ్వానించి నీటి విషయంలో అపర మేధావిలా, ఇంజనీర్‌లా, శాస్త్రవేత్తలా మాట్లాడారని బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి అన్ని రాష్ట్రాలూ సమానమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శక్రవారం విలేకరుల సమావేశంలో అన్నారు. తాము కో-ఆపరేటివ్ ఫెడరలిజాన్ని గౌరవిస్తున్నామని, అందుకే బనకచర్ల విషయంలో కూడా వివాదం పరిష్కారానికి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కేంద్రం ఆహ్వానించిందని ఆయన వివరించా రు. కేంద్రం తీర్పు చెప్పదని, ఇలాంటి సమస్యల పరిష్కారానికి వేదిక ఏర్పా టు చేస్తుందని ఆయన తెలిపారు. బనకచర్ల విషయంలో ఎపి సిఎం చంద్రబాబు నాయుడు లేఖ రాసినందుకే తాను స్వయంగా ప్రధాని మోదీని, జ లశక్తి మంత్రిని కలిసిన తర్వాతే ఇరు రాష్ట్రాల సిఎంల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయ న తెలిపారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
19-07-2025


## ఘనంగా సంస్థానంలో మాజీ మంత్రి జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

నారాయణపురం మండల కేంద్రంలో నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రదాత మాజీ మంత్రివర్యులు గుంతకల్లు జగదీశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు భారీ ఎత్తున నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్రి నరసింహ మండల పార్టీ అధ్యక్షుడు సీనియర్ నాయకులు అందోజు శంకరాచారి చిలువేరు బిక్షం గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం నలపరాజు రమేష్ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మాజీ సర్పంచులు మైల యాదవ రెడ్డి కట్టెల బిక్షపతి పాండురంగ నాయక్ ఏర్పుల అంజమ్మ దోనూరు శేఖర్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు ఈసం యాదయ్య శివరాత్రి కవిత విద్యాసాగర్ గడ్డం పెంటయ్య రాసాల వెంకటేష్ ఎడ్ల సత్తయ్య జక్కిడి యాదిరెడ్డి వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు బోడ రాజు గంగదేవి సత్తయ్య చెరుకుపల్లి బిరయ్య జింకల కిరణ్ ఏదోటి తిరుమలేష్ ఆడెపు సురేష్ మండల యువజన అధ్యక్షులు పగిళ్ల శ్రీకాంత్ మండల విద్యార్థి సంఘం అధ్యక్షుడు పచ్చిపాల పాపయ ఎర్ర శ్రీశైలం సిరిపంగి గాలయ రావుల ఎల్లయ్య రాజు నాయక్ చందు యాదవ్ బాకారం వెంకటేష్ దుర్గం గోపాల్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందజేసిన స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన కిష్టం పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న రాపర్తి సురేష్ గౌడ్ 5000/- రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. యొక్క కార్యక్రమంలో చిలువేరు బిక్షపతి, రాసాల వెంకటేష్, జక్కిడి యాదిరెడ్డి, ఉప్పల ఆంజనేయులు, ఎడ్ల సత్తయ్య, బొడ్డుపల్లి బిక్షపతి, గుజ్జుల బాలయ్య, గుజ్జుల మునయ్య, కిష్టం శ్రీరాములు, భూపని సంజీవులు, కిష్టం దశరథ, కిష్టం దుర్గయ్య. తదితరులు పాల్గొన్నారు

## శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న తెల్ల హరికృష్ణ..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా కూకట్ పల్లి, సంగీత్ నగర్, కొమ్మన్ గడ్డ లో గల నల్ల పోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల పండుగ జాతర సందర్భంగా కొమ్ము బాబు, కూతురు సురేష్ వారు నిర్వహించే కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాని నిర్వహించి, తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, వారితో పాటు కూతురు విష్ణువర్ధన్, సురేష్ చింతపట్ల శ్రీనివాసరావు, శంకర్ నాయుడు, సిహెచ్ రవి, కే సత్యనారాయణ, ఎన్ రాజు, రామకృష్ణ, కే రాజు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకొని అమ్మవారి కృపా కటాక్షకాలకు పాత్రులైనారు...

## గుడికి లోపల ఉన్న భూమిని కూడా వదలని హౌసింగ్ బోర్డ్ అధికారులు..

### వినాయక ఆలయ ప్రాంగణంలోని ఖాళీ స్థలాన్ని అమ్మకానికి పెట్టాలని చూస్తున్నారు.. : బిఆర్ఎస్ నాయకులు పాతూరి గోపి

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కె.పి.హెచ్.బి కాలనీ మూడవ రోడ్డు లో ఉన్నటువంటి వర సిద్ధి వినాయక ఆలయ ప్రాంగణం లోని ఖాళీ స్థలాన్ని అమ్మ కానికి పెట్టాలని చూస్తున్నారు హౌసింగ్ బోర్డ్ అధికారులు. ఆలయ ప్రాం గణం లోపల ఉన్నటువంటి ఖాళీ స్థలానికి ప్రహరి గోడ కట్టాలని హౌసింగ్ బోర్డ్ అధికారులు రావడంతో స్థానికంగా ఉన్నటువంటి భక్తులు బిఆర్ఎస్ నాయకులు అడ్డుకొని దేవాలయానికి సంబంధించిన స్థలాన్ని ఏ విధంగా ప్రహరీ నిర్వహిస్తారని వాగ్వాదానికి దిగి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ఎట్టి పరిస్థితులలో ఆలయ భూమిని ప్రహరీ నిర్మించి అమ్మకానికి పెట్టాలని చూస్తే ఊరుకోమని మహిళా భక్తులందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు...

# ప్రభుత్వ హామీల అమలులో నిర్లక్ష్యాన్ని విడనాడాలి

- నిర్మల్ జిల్లాలో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి..
- కలేక్టర్ కార్యాలయం ముందు పిఓడబ్ల్యూ(విముక్తి) ధర్నా.
సంస్థ జిల్లా కన్వీనర్ చుక్కల కళ..
ముఖ్య అతిథిలుగా హాజరైన ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి, పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు పి.సునీత..
- కలేక్టర్ కార్యాలయంలో ఏ.ఓ.సూర్యారావు కి వినతిపత్రం..




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే యుద్ద ప్రాతిపదికన అమలు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ-విముక్తి) నిర్మల్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. 2025, జూలై-18, శుక్రవారం రోజున స్థానిక నిర్మల్ జిల్లా కలేక్టర్ కార్యాలయం ముందు ఆ సంస్థ జిల్లా కన్వీనర్ చుక్కల కళ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగింది. స్థానిక నిర్మల్ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ అధికారులు చూపిస్తున్న జాప్యం, నిర్లక్ష్యం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజా పాలన పత్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అర్హులైన వారికి అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి, పిఓడబ్ల్యూ(విముక్తి) రాష్ట్ర నాయకురాలు పి.సునీత హాజరై ప్రసంగించారు. ధర్నాలో పాల్గొన్న మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎవరికి వారు వ్యక్తిగతంగా కలేక్టర్ కార్యాలయంలో ఏ.ఓ. సూర్యారావుకి వినతి పత్రాలను సమర్పించారు. వినతిపత్రాలలోని లబ్ది దారులకు సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరారు. ఖాళీగా ఉన్న వారి స్థలాల్లో తమ ఇంటి నిర్మాణం కొరకు అప్లైచేసుకున్న ప్రతిఒక్కరికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహకారాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా యుద్ద ప్రాతిపదికన అందివ్వాలని, ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున ఇప్పటిదాకా కొత్తగా అప్లై చేసుకున్న కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు కాలేదని, వెంటనే రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని, బీడి కార్మికులకు పెన్షన్, కరువు భత్యం, రోజుకు కనీసం వెయ్యి బీడీల పని, కనీస వేతనాల జీ.ఓ.ను అమలుచేసి, అర్హులైన వృద్దులు, వికలాంగులు, వితంతు పించన్లు, పి.ఎఫ్ మరియు ప్రతి మహిళకు ఇస్తామన్న ఆర్థిక సహకారాన్ని అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి:తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి గత సంవత్సర కాలంగా తెలంగాణ జాయింట్ యాక్షన్ (టియుజేఏసి) కమిటీ చేస్తున్న కృషిని, పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని కోరారు. న్యాయమైన ప్రజాస్వామికమైన తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుతో పాటు కేసులతో సంభందం లేకుండా నిస్వార్థంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో త్యాగాలు చేసి, నష్టపోయిన వారికి ఉపాది కింద ఒక కోటి రూపాయల ఆర్థిక సహకారం అందించి, ఇల్లులేని ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం కొరకు బ్యాంకుల నుండి లోన్ సౌకర్యాన్ని కల్పించాలని, గుర్తింపు కార్డు, హెల్త్ కార్డులు, వారి పిల్లలకు ఉచిత విద్యా లాంటి తదితర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించగలరని కలేక్టర్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈపై కార్యక్రమంలో ఇఫ్టూ షేక్ షావలి, పిఓడబ్ల్యూ పి.సునీత, నిర్మల్ జిల్లా కన్వీనర్ చుక్కల కళతో పాటు సుశీల, సైయద్ శమాన, శిప్ప లతిక, పి.రేణుక, పోల్క నాగరాణి, శిల్ల గంగన్న, నందుర్క లక్ష్మీ తదితర 100 మంది ప్రజా పాలన మహిళా దరఖాస్తు దారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## వివేకానంద నగర్ నారాయణ పాఠశాలలో విద్యార్థుల క్యాబినెట్ అవగాహన సమావేశం..

### "దేశానికి అవసరమైన నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశ నుంచే అమలు చేసుకోవాలి.. ఎస్ఐ మనేమియా

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శేర్లింగంపల్లి వివేకానంద నగర్ కాలనీలో ఉన్న నారాయణ పాఠశాల ఈవెనింగ్ బ్రాంచ్ లో విద్యార్థుల క్యాబినెట్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ నాయకులను ఎన్నిక చేసుకొని, నాయకత్వ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం వేణుగోపాల్ , ఎస్ఐ మనేమియా, హెడ్ కానిస్టేబుల్ హాజరయ్యారు. ఏజీఎం వేణుగోపాల్ మాట్లాడుతూ,"విద్యార్థులంతా మంచి ప్రవర్తనతో, కొత్త ఆలోచనలతో ప్రతి రంగంలో ఎదగాలి. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక విలువలు కూడా సంతరించుకోవాలి. భవిష్యత్తులో నాయకులుగా ఎదిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఎస్ఐ మనేమియా మాట్లాడుతూ"దేశానికి అవసరమైన నాయకత్వ గుణాలు విద్యార్థి దశ నుంచే అభివృద్ధి చెందాలి. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో, బాధ్యతతో ముందుకు సాగాలి" అని అన్నారు. హెడ్ కానిస్టేబుల్ విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్వేతా మెడమ్ మాట్లాడుతూ,"ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలు పెంపొందుతాయి. సమాజంలో వారి పాత్ర గురించి అవగాహన కలుగుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణ సార్, వైస్ ప్రిన్సిపాల్ కవిత, ఏ.ఓ.రోహిత్ కుమార్, ఉపాధ్యాయులు, ఈ సమావేశంలో పాల్గొని విద్యార్థులను అభి ,నందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతంగా చేశారు...

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..

### పాఠశాలలో రెండు అదనం గా తరగతి గదులు నిర్మిస్తాం.. వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సందర్శించం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎక్కువ గా ఉండి, రూమ్స్ సరిపోక ఇబ్బంది పడుతున్న విషయం మా దృష్టికి వచ్చిందని కొత్తగా రెండు గదులు నిర్మించేందుకు అనుమతి ఉ ందని, స్కూల్ మధ్యలో రాయి ఉండడంతో ముందుగా రాయిని తొలగించాలని అన్నారు. రాయి కొట్టి నేలను చదును చేసిన వెంటనే నూతన గదుల నిర్మాణ పనులు ప్రారంభిస్తారని తెలియచేసారు. ఈ కార్యక్రమలో భాగంగా పాఠశాల అవరణాన్ని పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించడం జరిగింది. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, గోపాల్, సిద్దయ్య, ఎస్.ఆర్.పి నాయక్, జి.ఎచ్.ఎం.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# బడికి పంపి పిల్లల భవిష్యత్తును కాపాడండి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:



పాఠశాలలకు కళాశాలలకు విద్యార్థినీ విద్యార్థులను పంపించి హాజరు శాతం పెంచి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నార్సింగి మండల కేంద్రంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి జడ్పీహెచ్ఎస్ స్కూల్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలను, వల్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, ఫ్రైడే డ్రై డే కార్యక్రమ నిర్వహణ కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతుందని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులను తప్పనిసరిగా బడికి పంపించి నూరు శాతం హాజరు శాతమే లక్ష్యంగా పిల్లల తల్లిదండ్రులు ఉ పాధ్యాయులకు బాసటగా నిలవాలన్నారు. తల్లిదండ్రులు పండుగలని వ్యవసాయ పనులని పిల్లలను బడికి వెళ్లకుండా మాన్పించడం వల్ల హాజరు కోల్పోవడంతో పాటు పాఠాలలో వెనుకబడి విద్యలో వెనుకబాటు తనం కనపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ మార్కులే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. మెరుగైన వసతులు, నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామన్నారు. 10వ తరగతి ఫలితాల్లో మంచి పర్సంటేజీ తీసుకురావడం జరిగిందని, ఇంటర్లో డ్రాప్ అవుట్లు కారణంగా పర్సంటేజీలో వెనుకబడి ఉన్నామన్నారు. రానున్న రోజుల్లో ఉత్తమ పర్సంటేజ్ లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు శాతం పెంచడంలో తల్లిదండ్రులు, చదువులు చెప్పే గురువులు తోడ్పాటు నందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం వల్లూరు గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను పరిశీలిస్తూ సాధ్యమైనంత తొందరగా ఇండ్లు నిర్మించుకోవాలని దశలవారీగా బిల్లులు అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులు ఎకౌంట్లో డబ్బులు జమ అవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమ అమలు తీరును స్వయంగా పరిశీలించి ప్రాంతాల్లో డ్రై డే కార్యక్రమం నిర్వహించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వాను పరిశీలించారు. వైద్య ఆరోగ్య శాఖ, అధికారులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. మురికినీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వాను గుర్తించి నిర్మూలిస్తామని, స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానికంగా జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# 23న విద్య సంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

**వామపక్ష విద్యార్థి సంఘాలు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని పిడిఎస్యూ జిల్లా కార్యాలయం మార్క్స్ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దాగం శ్రీకాంత్, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్‌లు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం 2 సంవత్సరాలు కావొస్తున్న ఇప్పటి వరకు విద్య రంగం పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగ కనీసం విద్య రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షా నిర్వహించలేదని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి నాటి నుండి నేటి వరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా, ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ, ప్రవేట్, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ, విచ్చలవిడిగా ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులుస్తూ, పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపిందాని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అని మాటల్లో చెపుతూ, ఆచరణలో అప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి, పెండింగ్ బకాయి లు విడుదల చేసి,విద్య రంగంలో ఉన్న అన్ని ఉద్యోగ ఖాళీల ను భర్తీ చేస్తూ, ఫీజు నియంత్రణ చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ, అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని, బంద్ ను విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా ఉపాధ్యక్షుడు పి సికిందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నిఖిల్, ఏఐఎఫ్డిఎస్ నాయకుడు పి వెంకటేష్, ఏఐఎస్బి జిల్లా నాయకుడు సుమంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## బాలానగర్ పిఎస్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 46 ఏళ్ల గుర్తు తెలియని మృతదేహం నర్సాపూర్ క్రాస్ రోడ్ వద్ద లభ్యమైనట్లు బాలానగర్ ఎస్ఐ హాజీ మియా తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జీడిమెట్ల వెళ్లే బస్ స్టాప్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించినట్లు ఆయన తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 46 ఏళ్లు ఉంటుందని, ఐదు అడుగుల ఎత్తు, ఒంటి పై గ్రీన్ కలర్ టీషర్ట్, నీలి రంగు ప్యాంటు ధరించినట్లు అయన తెలిపారు. కేసు నమోదు చేసుకొని బాలానగర్ పోలీసులు మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ మార్చురీకి తరలించినట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు 8712663384 కి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు..

## నాగులవంచలో అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్తా చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ పంచాయతీలో అదనంగా 50 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినారు. గ్రామంలో కొత్తగా ఇల్లు కట్టుకున్న వారు, గతంలో ఎక్కడైతే అవసరము ఉన్నదో దాన్ని గుర్తించిన చోట, విద్యుత్ స్తంభాలు దూరం ఎక్కువ ఉన్నచోట ఈ కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసినారు. కార్యక్రమంలో నాగులవంచ విద్యుత్ శాఖ ఏఈఉ మామహేశ్వరి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు అంబటి శాంతయ్య ,మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, కంభం వీరభద్రం, ముత్తినేని వెంకటేశ్వరరావు, విద్యుత్ సిబ్బంది రమేష్, రాజు, కాంట్రాక్టర్ శ్రీకాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్తా చింతకాని

ప్రొద్దుటూరు గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం చింతకాని మండలంలో ప్రొద్దుటూరు గ్రామం నందు మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణనందు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ను ఏర్పాటు చేయటం జరిగింది ఈ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో చిరు వ్యాధులు కు చికిత్స చేసి 48 రోగులకు ఉచిత మందులు సరఫరా చేయడం జరిగినది. అదేవిధంగా కాలనీ నందు ప్రతి మంగళవారం శుక్రవారం జరిపే సీజన్లో వచ్చే డెంగు ,మలేరియా ,చికెన్ గున్యాకు సంబంధించిన వచ్చే వ్యాధుల భారీ నుండి కాపాడటం కోసం యాంటీ లార్వా మెథడ్స్ ను మరియు డీ వాటరింగ్ కార్యక్రమంలో తిమోపాస్ ద్వారా చేయించడం జరిగినది. ఈ వైద్య శిబిరానికి45 గ్రామ ప్రజలు హాజరై నారు. ఈ వైద్య శిబిరంలో ఎం ఎల్ హెచ్ పి మధుమై ,హెల్త్ సూపర్వైజర్ కృష్ణారావు ,సిస్టర్ సరళ, ఆశాలు సునీత, కస్తూరి పాల్గొన్నారు.

## పట్టపగలే ఐదు లక్షల విలువైన ఫోటో కిట్లు దొంగతనం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని మెయిన్ సెంటర్ లో ఫోటో స్టూడియోలో పట్టపగలే ఐదు లక్షల విలువైన ఫోటో కిట్లు మొత్తం గుర్తు తెలియని వ్యక్తి దొంగతనం చేశాడు. ఫోటో స్టూడియో తెరుచుకొని ఉండటంతో షాపులో ఎవరు లేక పోవడంతో అదే ఆధునిక భావించి ఫోటో కెమెరాలను తీసుకు వెళ్లాడు. వ్యవహారం మొత్తం సి. సి కెమెరా లో రికార్డ్ అయింది స్టూడియో యజమాని బండారు లాలయ్య స్థానిక తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీసుల సహకారంతో వారికి ఫిర్యాదు చేయడంతో తక్షణమే రంగ ప్రవేశం చేసిన పోలీసులు అతని షాపులో ఉన్న సీసీ కెమెరాలు ఫుటేజీలను చెక్ చేయడంతో ఆ దొంగతనం చేసిన వ్యక్తి ఫోటోలు సీసీ కెమెరా లో చిక్కడం తో పోలీసులకు తొందరలోనే ఆ దొంగను పట్టుకుంటామని పోలీసులు తెలియపరిచారు.

## ఖమ్మం పార్లమెంట్ సభ్యులను కలిసిన కన్నెబోయిన

టైమ్స్ ఆఫ్ వార్తా చింతకాని



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యా లయంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘు రామి రెడ్డి తోజిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు కన్నె బోయిన సీతారామయ్య రామ కృష్ణ పురం రైల్వే గేట్ గురించి స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను ,వివిధ సమస్య లను వివరించటం జరిగింది. తక్షణమే స్పందించి సమస్యను పరిష్క రించ్డానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మధిర నియోజకవర్గ అధ్యక్షులుగా మిట్టపల్లి కిషోర్ నియామకం.

టైమ్స్ ఆఫ్ వార్తా చింతకాని



మధిర నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం చింతకాని మండలం వందనం గ్రామం నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అసెంబ్లీ ఇన్చార్జ్ దారెల్లి రమేష్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిధులు గా రాష్ట్ర కార్యదర్శి పల్లెపొంగు విజయ్ కుమార్,రాష్ట్ర ఈ సీ మెంబర్ కర్రి కృష్ణ, జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు లు పాల్గొన్నారు.వీరు మాట్లాడుతూ మధిర నియోజకవర్గం లో బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాణాన్ని బూత్ స్థాయి వరకు పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా రాబోవు స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గం షెడ్యూల్ కులానికి రిజర్వేషన్ ఉన్నా, ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దళితుడు అయినా కూడా ఈ నియోజకవర్గంలో ఏదో ఒక గ్రామంలో ప్రతిరోజు దళితుల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయి.కావున ఈ దాడులు ఆగాలంటే మనువాద పార్టీలలో పనిచేసే దళితులను కాకుండా, బహుజన సమాజం కోసం పని చేసే బహుజన్ సమాజ్ పార్టీ నాయకులను గెలిపించుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో మధిర నియోజకవర్గ అధ్యక్షులుగా మిట్టపల్లి కిషోర్ ను ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, గట్టి గుండె జకరయ్య, శ్రీనాథ్, రవి, సంతోష్ కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడే సంఘం టిడబ్ల్యూజేఎఫ్

**రాష్ట్ర అధ్యక్షులు - మామిడి సోమయ్య వెల్లడిహో**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ ను బలోపేతం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.సంఘంలోని బాధ్యులంతా సమిష్టిగా ఎప్పటికప్పుడు జర్నలిస్టులకు అండగా ఉండాలని, సమస్యలపై స్పందించాలని అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆయన స్థానిక ఫెడరేషన్ నాయకులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. స్థానిక జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు జిల్లా కమిటీ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్వాయి జానయ్య, గుండగాని జమున, జిల్లా సంయుక్త కార్యదర్శి, నియోజకవర్గం అడ్ హక్ కమిటీ కన్వీనర్ వంగాల వెంకన్న, సభ్యులు బండి కిరణ్, షేక్ జాని, సీనియర్ జర్నలిస్టు నాంపల్లి శ్రీనివాస్, వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నిరసన




టైమ్స్ ఆఫ్ వార్తా చింతకాని

చింతకాని మండలం బస్వాపురం గ్రామ వద్ద నిర్మిస్తున్న సూర్యాపేటబి దేవరపల్లి నేషనల్ హైవే వల్లన నాగార్జునసాగర్ ప్రాజెక్టు చింతకాని మేజర్ పై రైతులకు ఉపయోగపడే దారిని నేషనల్ హైవే వారు మూసి వేయడం జరిగింది. దానికి ప్రత్యమ్నయం గా చింతకాని మేజర్ పై నిర్మించాల్సి మైనర్ బ్రిడ్జిని నిర్మించడంలో హైవే వారు జాప్యం చేస్తుండటం వలన రైతులకు ఇబ్బందికరంగా ఉంది .ఈ మైనర్ బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని పని ప్రదేశంలో రైతులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. చింతకాని మేజర్ కు సాగు నీరు విడుదల చేయకముందే ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నేషనల్ హైవే అధికారులను డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత రైతులు కన్నెబోయిన గోపి, బొడ్డు వెంకట రామారావు, ముప్పారపు సైదులు బొడ్డు సంజీవరావు,కన్నెబోయిన పాండురంగారావు, బొడ్డు శ్రీనివాసరావు, దాసరి శ్రీనివాసరావు, బొంతు శ్రీనివాసరావు, పోల్నిడి రవీంద్రబాబు తదితరులు పాల్గొని డిమాండ్ చేశారు.

## అమ్మవారి బోనాలకు ఆహ్వాన పత్రిక

**శ్రీ తుల్జా భవాని ఉత్సవ కమిటీ.**




టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి:

మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో తేదీ 20 ఆదివారం రోజున శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి బోనాలు తొట్టెల ఊరేగింపు మహోత్సవ కార్యక్రమం ఉన్నందున ముదిరాజ్ ఫ్రెండ్స్ యూత్ కమిటీ వారు మరియు ముత్యాలమ్మ నల్ల పోచమ్మ తొట్టెల ఊరేగింపు మహోత్సవము ఉన్నందున శ్రీ తుల్జా భవాని ఉత్సవ కమిటీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్‌కి ఈ మహోత్సవమునకు ముఖ్య అతిథిగా రావలసిందిగా ఆహ్వాన పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చింతల స్వామి నియోజకవర్గ జనరల్ సెక్రటరీ చింతల నరేష్ యూత్ కాంగ్రెస్ ఒకటోవ వార్డ్ సెక్రటరీ ప్రసన్న కుమార్ 12వ వార్డ్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ భాను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరేందర్ నరేష్ గారు విరాట్ నిజాంపేట యూత్ అధ్యక్షుడు రామ్ చందర్, ఎంఎస్ఎస్ఓ సభ్యుడు శ్రీను,రాజు, బాబన్న, బాలకృష్ణ, తారా సింగ్, తదితరులు పాల్గొన్నారు

## పేదింటి ఆడబిడ్డకు పుస్తె మట్టెలు అందజేత

**లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్**


టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:



మెదక్ జిల్లా నిజాంపేట మండలం బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన గాజులపల్లి కమల కీ" శే"దేవయ్య కూతురు సుమలత గారి వివాహానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ హాజరై క్రిస్టియన్ పద్ధతిలో పుస్తే మట్టెలు అందజేశారు ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చింతల స్వామి, జనరల్ సెక్రటరీ చింతల నరేష్, యూత్ కాంగ్రెస్ ఒకటోవ వార్డ్ సెక్రటరీ ప్రసన్న కుమార్ 12వ వార్డ్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ భాను, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరేందర్ నరేష్ విరాట్,నిజాంపేట యూత్ అధ్యక్షుడు రామ్ చందర్,ఎంఎస్ఎస్ఓ సభ్యుడు శ్రీను,రాజు,బాబన్న బాలకృష్ణ తారా సింగ్ పాల్గొన్నారు.

## మహంకాళీ బోనాల ఉత్సవాన్ని విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని అమ్మ గుడి ఆధ్వర్యంలో నిర్వహించు ఆషాడ మాసం బోనాల ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని ఆలయ పూజారి సతీష్ భవాని శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆదివారంలో పట్టణంలోని బుడదగూడెం దొరగారి మామిడి తోటల గల త్రిశక్తి మహంకాళి దేవాలయంలో బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు తమ ఇంటి వద్దనే బోనాన్ని తయారు చేసుకొని, ఆలయ వద్ద సమర్పించాలని సూచించారు. అమ్మవారికి బోనాల సమర్పించడం వలన అమ్మవారి కరుణ కటాక్షాలు లభించి, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు సిద్ధిస్తాయని తెలిపారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
19-07-2025


# టీపీసీసీ చీఫ్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడు

**కేవలం వార్తల్లో ఉండేందుకే మహేష్ గౌడ్ అబద్దాలు చెప్పడాన్నే పనిగా పెట్టుకున్నారు.**

**మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మాదేవేందర్ రెడ్డి.**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:



టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడు అని మెదక్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మాదేవేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలపారు.ఈ సందర్భంగా మాట్లాడుతు కేసీఆర్, హరీష్ రావు లపై టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యల్లో ఆవగింజతైనా నిజాలు లేవు, కేసీఆర్ తెలంగాణ తేకపోతే నీకు పీసీసీ అధ్యక్షుడుని పదవి ఎక్కడిది అని ప్రశ్నిచారు. ఉమ్మడి రాష్ట్రం ఉంటె మీరు జన్మలో పీసీసీ అధ్యక్షుడువి అయ్యేవాడివా .రేవంత్ మెప్పు కోసం నీ స్థాయిని దిగజార్చుకుని బజారు భాష మాట్లాడుతున్నారని అన్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఎన్నడూ గెలవని మీరు ప్రజలకు సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారు. కేసీఆర్ హరీష్ రావులను తిట్టడం లో ఉన్న శ్రద్ధ, రైతులకు యూరియా అందించడంలో చూపించండి. సింగూర్ నుండి సాగు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోండి. కేసీఆర్,హరీష్ రావుల రాజకీయ అనుభవం ముందు మీరు ఎంత. 19 నెలల్లోనే 2 లక్షల కోట్ల అప్పు తెచ్చి పదేళ్లలో పరిమితి కి లోబడి నాలుగు లక్షల 20 వేల కోట్ల అప్పు తెచ్చిన కేసీఆర్ ని తప్పుబట్టడానికి సిగ్గు ఉండాలి . ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాల ఉద్యోగాలు ఇస్తామని ప్రియాంక తో యూత్ డిక్లరేషన్ విడుదల చేయించి మరీ 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు.ఆరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వాటిలో 50 వేలు కేసీఆర్ హయంలో ఇచ్చిన నోటిఫికెషన్లే .నెలకు పది వేల కోట్ల అప్పు తెస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ డబ్బులను ఎక్కడకు మళ్లిస్తుందో మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలి .కేసీఆర్ అప్పు తెచ్చి అభివృద్ధి ,సంక్షేమాల్లో తెలంగాణ ను దేశంలో అగ్రగామిగా తెలంగాణ రాష్ట్రంగా మార్చారు. తెలంగాణ లో అనేక శాశ్వత ఆస్తులు సృష్టించిన ఘనత కేసీఆర్ ది. కేసీఆర్ వచ్చాకే కరెంటు కు సాగు తాగు నీళ్లకు నోచుకోని తెలంగాణ అన్నింటా సర్ప్లస్ అయ్యింది. ప్రజాదర్బార్ పెట్టి రోజూ ప్రజలను కలుస్తానన్న రేవంత్ కోతల పై మహేష్ మాట్లాడాలి. అప్పుల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజలకు మీరే భారంగా మారారు. స్థానిక ఎన్నికల్లో మీరు ఎన్ని ప్రలోభాలు పెట్టినా హస్తం గుర్తుకు ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరు .నదీజలాల్లో రేవంత్ రాష్ట్రానికి చేస్తున్న ద్రోహాన్ని అంకెలతో సహా బయటపెట్టినందుకే మా హరీష్ రావు పై మహేష్ గౌడ్ రంకెలు వేస్తున్నారు.రాహుల్ గాంధేమో రాజ్యాంగం పట్టుకుని దేశం తిరుగుతుంటే రేవంత్ ,మహేష్ కుమార్ గౌడ్ ల నుంచి కింది స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల దాకా రాజకీయ కట్టుబాట్లు దాటి ప్రవర్తిస్తున్నారు. సాగునీటి రంగం మీ కాంగ్రెస్ నేతల ఎత్తులు హరీష్ రావు అనుభవం ,పరిజ్ఞానం ముందు నిలబడేవి కావు .హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ను టైం ఉన్నపుడు చూడండి. ఇందిరా గాంధీ 1984 లో మరణించారు, 40 యేండ్లు దాటింది అయినా చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్న కాంగ్రెస్ నేతల తీరును చూసి జాలేస్తుంది. కేసీఆర్ మెదక్ బిడ్డ .మెదక్ ప్రజలకు ఎవరేమిటో అంతా తెలుసు. నిజామాబాద్ నుంచి వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ చెప్పాల్సిన అవసరం లేదు మెదక్ జిల్లా కేంద్రంగా మారినా,మెడికల్ కాలేజీ వచ్చినా,ఘనపురం ఆయకట్ట సమర్థం పెంచడం,చెక్ డ్యామ్ ల నిర్మాణం కేసీఆర్ ఘనతే. అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ నేతలకు లేదు.బనక చర్ల పై తప్పు చేసి ఇంకా బొంకితే నమ్మడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరు .ఆరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు ..వాటిలో 50 వేలు కేసీఆర్ హయం లో ఇచ్చిన నోటిఫికెషన్లే .అసెంబ్లీని ప్రభుత్వం లో ఉన్నవాళ్లు పెడతారు. ప్రతిపక్షం కాదు అనే సోయి కూడా లేదు. అసెంబ్లీ పెట్టండి చర్చకు సిద్ధం అని హరీష్ రావు రోజూ చెబుతున్నారు, అసెంబ్లీ గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగూర్ నుండి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు

# గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న అడ్మిషన్లను వెంటనే పూర్తి చేయాలి

**తెలంగాణ మాదిగ దండోరా జిల్లా నాయకులు పోలేపాక రవి**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఖాళీగా ఉన్న బ్యాక్ లాక్ సీట్లు, స్పాట్ అడ్మిషన్స్ వెంటనే ఖాళీగా ఉన్న అడ్మిషన్స్ నింపాలని పూర్తిచేయాలని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలేపాక రవి అన్నారు. స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ నుండి ఎప్పుడు ఫోన్ వస్తుందా అని ఎదురుచూస్తూ నెల గడుస్తున్న అడ్మిషన్ కొరకు ఫోన్ రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.జూన్ నుండి క్లాసులు నడుస్తున్నాయి కాబట్టి క్లాసులు వెనక పడుతు న్నాయని పిల్లలు ఆవేదన చెందుతున్నారు అని అన్నారు. హెడ్ ఆఫీస్ నుండి జోనల్ సెక్రటరీలు గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్ లకు ఆదేశాలు జారీ చేసి ఖాళీగా ఉన్న అడ్మిషన్లు పూర్తిచేసి విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును ఆయా జిల్లాల కలెక్టర్లు చొరవ తీసుకొని పిల్లలకు న్యాయం చేయాలని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వెడుకుంటున్నారు అని అన్నారు.

# సింగరేణి పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలకు చెందిన ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాల ఆవరణంలో శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య స్థితిని పరిశీలించి, వారికి రక్తంలోని హీమోగ్లోబిన్ స్థాయి, శారీరక బలహీనత తదితర వాటిపై పరీక్షలు నిర్వహించారు.అనంతరం రక్తం తక్కువగా ఉన్న విద్యార్థులను గుర్తించి,వారికి అవసరమైన ఔషధాలు,విటమిన్ టాబ్లెట్లు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే పురుషోత్తం,సింగరేణి వైద్య సిబ్బంది మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడేలా ముందస్తు వైద్య జాగ్రత్తలతో కూడి నదిగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పిల్లలు ఆరోగ్యం పట్ల సింగరేణి యాజమాన్యం చూపుతున్న చొరవను అభినందిస్తూ, సింగరేణి యాజమాన్యానికి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి,పాఠశాల సిబ్బందికి,విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సింగరేణి ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రతి ఒక్కరు తమ ఇంటితో పాటు పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగ పిండి రాజలింగు తెలిపారు. శుక్రవారం పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు రామకృష్ణాపూర్ లో మున్సిపల్ సిబ్బందితో కలిసి పిచ్చి మొక్కలను తొలగించడం, కాలువల్లో పేరుకు పోయిన చెత్తను శుభ్రం చేయడం వంటి పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజలింగు మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉన్న ఈ వర్ష కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, రోడ్లపై చెత్త వేయకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రజల భాగస్వామ్యం ఉండే వినూత్న శుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన ఏపూరి, పగడాల.

టైమ్స్ ఆఫ్ వార్తా చింతకాని

నాగిలిగొండ గ్రామానికి సబ్ ప్లాన్ క్రింద 85 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి నాగిలిగొండ సీపీఐ నాయకుడు ఏపూరి రవీంద్రబాబు, కాంగ్రెస్ నాయకుడు పగడాల రాధాకృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

# బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలి

**సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం ఆయన ఏరియా జిఎం జి దేవేందర్ తో కలిసి కేకే ఓసిపి గనిని సందర్శించారు. ఈ సందర్భంగా ఓసిపి వ్యూ పాయింట్ నుండి ఓసిపి పని ప్రదేశాలను పరిశీలించడం తో పాటు ఉత్పత్తి, ఉత్పాదకత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓసిపి వ్యూ పాయింట్ సమీపంలో మొక్కలు నాటారు. అనంతరం ఓసిపి క్వారీలో పని ప్రదేశాలను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడం మార్గం సులువుతుందని తెలిపారు. అదేవిధంగా ఓసిపి లో నిర్మిస్తున్న పిఓబి ప్లాంట్ ను సందర్శించి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కేకే 1 రైల్వే సైడ్, కేకే ఓసి ఆర్ అండ్ ఆర్ ప్రాజెక్ట్ ను సందర్శించారు. అనంతరం ఏరియాలోని అన్ని గనుల మేనేజర్లు, అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, ఓసిపి మేనేజర్ రామరాజు, ఏరియా ఇంజనీర్ బాలాజీ గణపతి జా, సివిల్ ఎస్ఈ రాము, అధికారులు పాల్గొన్నారు.

# టిఎన్జీవో ఆధ్వర్యంలో నూతన అధికారులకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





జిల్లాలో నూతన బాధ్యతలు చేపట్టిన అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య కు, జిల్లా వ్యవసాయ అధికారి భూక్యా ఛత్రు నాయక్ లకు టిఎన్జీవో ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. వికారాబాద్ జిల్లా నుండి బదిలీపై జిల్లాకు విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య కు, కరీంనగర్ జిల్లా నుండి బదిలీపై జిల్లా వ్యవసాయ అధికారిగా నూతన బాధ్యతలు చేపట్టిన భూక్యా ఛత్రు నాయక్ లను జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి,శుభాకాంక్షలు తెలుపుతూ,ఘన స్వాగతం పలికారు.అధికారులు మాట్లాడుతూ,జిల్లా అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేస్తామన, ప్రజలకు శాఖపరమైన సమస్యలు ఉంటే పరిష్కారం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షులు రామ్ కుమార్, తిరుపతి, సంయుక్త కార్యదర్శి సునీత, మంచి ర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శులు గోపాల్, అజయ్, సూపరి

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కార్యక్రమం

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని వెనుకబడిన తరగతులకు చెందిన నిరుద్యోగ యువతకు వెనుకబడిన తరగతుల స్టడీ సర్కిల్ ద్వారా గ్రూప్ 1,2,3,4,ఆర్ఆర్బి,ఎస్ఎస్సి, బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సులలో ఉచిత శిక్షణ అందించేందుకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం, బిసి స్టడీ సర్కిల్-ఆదిలాబాద్ సంచాలకులు జి ప్రవీణ్ కుమార్ లు శుక్రవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్, డిగ్రీ ధృవపత్రాలు కలిగి ఉండాలని, కుల, జనవరి, 2025 తరువాత జారీ చేసిన ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు కలిగి ఉండాలని, ప్రతి అభ్యర్థికి నెలకు స్టైఫండ్ క్రింద 1 వేయి రూపాయలు (బుక్ ఫండ్ సహా) చెల్లించబడుతుందని వివరించారు. ప్రతి నెల 75శాతం హాజరు ఉండి, గరిష్టంగా 5 నెలలు ఉండాలని తెలిపారు. డిగ్రీలో ఉత్తీర్ణత పొందిన శాతం, రిజర్వేషన్, సదరు స్టడీ సర్కిల్లో ఖాళీల ఆధారంగా ఎంపిక జరుగుతుందన్నారు. ప్రస్తుతం రెగ్యులర్లో విద్య ఉన్నవారు, ఇప్పటి వరకు టిజిబిసి స్టడీ సర్కిల్లో ఉచిత శిక్షణ పొందిన వారు, ఏదైనా ఉద్యోగంలో పని చేస్తున్న వారు అర్హులు కాదని తెలిపారు. అభ్యర్థులు ఆగస్టు 11 లోగా ఆన్లైన్లో వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థి తల్లిదండ్రులు వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు., మహిళలకు 33 1/3 శాతం, దివ్యాంగులకు శాతం, బిసి వర్గాల కేటాయింపు ఉంటుందని, ఎస్సి 15 శాతం, ఎస్టి 5 శాతం, ఇతరులు (ఈబిసి, అనాథలు) 5 శాతం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన వారికి ఆగస్టు 25వ తేదీ నుండి 150 రోజుల పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 08732-221280 నెంబర్లో సంప్రదించాలని సూచించారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పి చంద్రయ్య ను బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ)ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి,ఆయన శాలువాతో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి కాదాసీ రవీందర్,జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్,ఉపాధ్యక్షుడు నాగుల కిరణ్ బాబు,బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు దాగం శ్రీనివాస్,మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్ లు పాల్గొన్నారు.

# సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తో కలిసి సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత,త్రాగునీరు, వంటశాల,భోజనశాల, వసతి గృహంలో వసతులు,పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం పాఠశాల భవనంపై నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి, నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల, బాలుర జూనియర్ కళాశాల (ఇ/మీ) లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్, జాడి పోచయ్యలతో కలిసి సందర్శించి,విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలో వసతులు, పడకలు,మూత్రశాలలు,గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు,విద్యుత్,మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని,ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలన్నారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. 6, 7 తరగతుల విద్యార్థులతో మాట్లాడి, వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న పోషక ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యాబోధన అందించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం అమృత్ 2.0 పథకంలో భాగంగా కొనసాగుతున్న నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథతో పాటు అమృత్ 2.0 పథకం క్రింద నివాసాలకు త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి, మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతన్నల కంట నీరు తుడిచే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



రైతన్నల కంట నీరు తుడిచే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్ రెడ్డి, జిల్లా బీజేపీ నాయకులు కలెక్టర్ టీ. వినయ్ కృష్ణ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాభావం, సాగునీటి కొరతతో నిజామాబాద్ జిల్లాలో రైతన్నలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. భూములు ఎండిపోయాయి, విత్తనాలు వేసిన పొలాలు బూడిదైపోతున్నాయని, ఈ గంభీర పరిస్థితిని పట్టించుకోవాల్సిన ప్రభుత్వం గాఢ నిద్రలో ఉందన్నారు. రైతుల ప్రాణాలతో ప్రభుత్వం ఆటలాడుతోందని, నిజాంసాగర్ కెనాల్ ద్వారా తక్షణమే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు బతుకు బండిని చీల్చే ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.ఇది ఎంతకాలం చూసి ఊరు కుంటాం..?విత్తనాలు వేసిన రైతన్నలు నీరు లేక నిలువెల్ల నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం మేల్కొని కెనాల్ ద్వారా నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పక్షాన బీజేపీ వారం రోజుల్లో ఆందోళనలు చేపడుతుంద బీజేపీ రైతులకు అండగా ఉందని, రైతు ఓటుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు రైతు లను మరిచిపోవడం శోచనీయం అన్నారు. అవసరమైతే ప్రతి మండలంలోని రైతులతో కల్సి కలెక్టరేట్ వద్ద ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకార్ లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు మాస్టర్ శంకర్, పంచారెడ్డి శ్రీధర్, ప్రమోద్, జగన్ రెడ్డి, నారాయణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగి ఇంట్లో దొంగతనం

### తాళం వేసిన ఇంట్లో నుండి బంగారు ఆభరణాల అపహరణ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బురదగూడెంలో తాళం వేసిన సింగరేణి ఉద్యోగి ఇంట్లోకి గుర్తు తెలియని దొంగలు చొరబడి, ఆరు తులాల బంగారు ఆభరణాలు అపహరించారు. పట్టణ అదనపు ఎస్ఐ నూనె శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం,బురదగూడెం నకు చెందిన సింగరేణి ఉద్యోగి దుర్గం రాజ్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత పనులను నిమిత్తం రెండు రోజుల క్రితం జూలై 16న ఇంటికి తాళం వేసి,బంధువుల ఊరికి వెళ్లారు. తిరిగి శుక్రవారం ఇంటికి చూడగా, ఇంటి తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా,బీరువా తెరిచి ఉండి, అందులో దాచిన ఆరు తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. ఈ మేరకు దుర్గం రాజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు. సంఘటన స్థలాన్ని మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి పరిశీలించారు. నేరస్తులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేసినందుకు సంఘటన స్థలాలలో క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, అతి త్వరలోనే దొంగలను పట్టుకుంటామని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పండుగలు, శుభకార్యాల సీజన్ కావడంతో ప్రజలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. దొంగతనాల నివారణకు పోలీసులు సూచించిన సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.

# కార్మిక వర్గానికి వెన్నంటి ఉండటమే ఏఐటియుసి లక్ష్యం

### ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య

### యూనియన్ లో చేరిన 20 మంది కాసీపేట 2 గని కార్మికులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కార్మిక వర్గానికి వెన్నంటూ ఉండడమే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన లక్ష్యమని యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య తెలిపారు. ఏరియాలోని కాసీపేట 2 గని పై శుక్రవారం యూనియన్ గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గనికి చెందిన సుమారు 20 మంది కార్మికులు యూనియన్ లో చేరగా, వారికి ఆయన యూనియన్ కండువాలు కప్పి సాదరంగా యూనియన్లకు ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముందుగా జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా జూలై 9న జరిగిన ఒక్కరోజు సమ్మెను విజయవంతం చేసిన ఉద్యోగులందరికీ ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి ఎన్నికలలో గుర్తింపు సంఘంగా ఏఐటియుసి గెలిచిన తర్వాత యాజమాన్యంతో స్ట్రక్చరల్ సమావేశాలు ఏర్పాటు చేసి, కార్మికుల కోసం సిబిఎస్ఈ పాఠశాల ఏర్పాటు చేయడం, డిస్మిస్ అయిన జేఎంఈటి, మిగత ఉద్యోగులందరికీ వన్ టైం సెటిల్మెంట్ కింద అవకాశం కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా మైనింగ్ స్టాప్ సిబ్బందికి సూటబుల్ జాబ్ ఇవ్వాలని, పెర్క్స్ పై ఐటి కార్మికులకు తిరిగి చెల్లించాలని, కార్మికులు ఎదురుచూస్తున్న సొంతింటి పథకాన్ని త్వరగా అమలు చేయాలని యాజమాన్యాన్ని కోరామన్నారు. ఇవన్నీ చట్టబద్ధతతో జరగాల్సి ఉందని తెలిపారు. కానీ ఇది తెలువని కొన్ని కార్మిక సంఘాలు వారి సొంత లాభం కోసం ఏఐటియుసి సంఘాన్ని విమర్శిస్తూ, కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం మరిచి, కార్మిక వర్గానికి మేలు జరిగే హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ చేసే పోరాటంలో కలిసి రావాలని సూచించారు. కార్మికులకు కష్టకాలం అండగా నిలిచే ఏఐటియుసి మద్దతు తెలిపిన కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గనికి చెందిన సిద్ధం శ్రీనివాస్, గోళం శ్రీనివాస్, సాయికుమార్, శ్రీకాంత్, అశోక్ గౌడ్ తదితర సుమారు 20 మంది కార్మికులు యూనియన్ లో చేరారు. అనంతరం కార్మికులు సమస్యలపై గని మేనేజర్ జి లక్ష్మీనారాయణ కు వినతి పత్రం అందజేశారు.యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, గని కమిటీ ఉపాధ్యక్షుడు నరసయ్య, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి వెంకటేష్, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.





# గురుకుల విద్యార్థులకు కనీస వసతులు కల్పించలేని ప్రభుత్వం గద్దె దిగాలి

### బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల వసతి గృహాలలో జరుగుతున్న వరుస దుర్ఘటనలు ప్రభుత్వం చేతగాని తరానికి నిదర్శనం అని, విద్యార్థుల యొక్క ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ ప్రభుత్వము వెంటనే గద్దె దిగాలని బిజెపి ఓబీసీకి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ డిమాండ్ చేశారు. వసతి గృహాలలో కనీస వసతులు లేక విద్యార్థులు ఎంతో అవస్థలు పడుతున్నారని నాణ్యమైన భోజనం లేక తరచుగా ఫుడ్ పాయిజనింగ్ జరిగి విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్నారని, గత వారం రోజుల్లోనే 8 మంది విద్యార్థులు తమ ప్రాణాలను కోల్పోయారని, ఇది కేవలం ప్రభుత్వం నిర్లక్ష్యం మాత్రమేనని ఆరోపించారు. అభం శుభం తెలియని విద్యార్థుల ప్రాణాలను బలిగొన్న ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని స్వామి యాదవ్ హెచ్చరించారు. బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మాక్లూరు మండలంలోని దాస్ నగర్ లో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కళాశాలను సందర్శించడానికి వెళ్లిన స్వామి యాదవ్ నేతృత్వంలోని బిజెపి కార్యకర్తల బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల తీరు, ప్రభుత్వం అసమర్థతకు నిరసనగా కళాశాల గేటు వద్దే బైఠాయించి స్వామి యాదవ్ నిరసన తెలిపారు. మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం అందించాలని, వెంటనే గురుకులాలలో ఉన్న వసతుల లేమి సమస్యను పరిష్కరించాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని, వైద్య సదుపాయాలను సరిపడా టాయిలెట్లను నిర్మించి వారి సమస్యలను వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో కార్యకర్తలు నిరసన కార్యక్రమాలకు దిగాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ వినోద్, మాక్లూర్ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు ధర్మపతి, కార్యదర్శి నరేష్ గౌడ్, బి. సాయిలు, ఓబిసి ఐటీ సెల్ కార్యకర్త రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధారి మైసమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

### మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలోని బొక్కల గుట్ట గాంధారి మైసమ్మ జాతరకు పోలీసుల ఆధ్వర్యంలో పకడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ తెలిపారు. శుక్రవారం ఆయన మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి,రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్ లతో కలిసి ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను పరిశీలించి, పలు సలహాలు సూచనలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,జాతరకు హాజరయ్యే భక్తుల కు ఇబ్బందులు కలగకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఏర్పాట్లు నిర్వహించడం జరుగుతుందన్నారు.జాతీయ రహదారి అనుకోని ఉండటంతో రోడ్డు ప్రమాదాల నివారణకు సైతం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా డిసిపి భాస్కంను ఆలయ కమిటీ సభ్యులు శాలవాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వాయిద్య కళాకారుల సంఘంలో జిల్లా వాసులకు చోటు





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ రాష్ట్ర వాయిద్యా కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీలో జిల్లా నుండి మండలానికి చెందిన ఎండి తాజుద్దీన్ బాబా,జిల్లాలోని నస్పూర్ కు చెందిన ఎండి పీర్ మహమ్మద్ లకు ఇరువురికి గౌరవ సలహాదారులుగా చోటు లభించింది.జులై 16న హన్మకొండలోని సిటిజన్ ఫంక్షన్ హాల్ లో సంఘం రాష్ట్ర సదస్సు నిర్వహించారు.ఈ సదస్సునకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర సాంస్కృతిక సారధి మండలి చైర్మన్ వెన్నెల, అతిథులుగా రాష్ట్ర వృత్తి సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఎంవి రమణ,సంఘం రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఈ సదస్సులో జిల్లా నుండి మండలానికి చెందిన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి తాజుద్దీన్ బాబా ను, అదేవిధంగా జిల్లాలోని నస్పూర్ మండలానికి చెందిన ఎండి ఫీర్ మహమ్మద్ సంఘం గౌరవ సలహాదారులుగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,సంఘం రాష్ట్ర కమిటీ లో జిల్లా నుండి స్థానం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. సంఘం ఆదేశాల మేరకు బ్యాండ్ కళాకారుల సంక్షేమం కొరకు, సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీలో స్థానం పొందిన ఇరువురిని పలువురు అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.

# ఎడపల్లి మండల సమాఖ్యను సందర్శించిన డీపీఎంలు..

### నాన్-ఫామ్ అభివృద్ధిపై సూచనలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల సమాఖ్యను గురువారం నాన్-ఫామ్ డీపీఎం మోహన్,డీపీ ఫైనాన్స్ కిరణ్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లాలో నాన్-ఫామ్ ఎంటర్ప్రైజెస్ (వ్యవసాయేతర వ్యాపారాలు) అభివృద్ధి ఆశాజనకంగా లేదని,ఈ రంగంలో మరింత పురోగతి సాధించేందుకు కృషి చేయాలని వారు సిబ్బందికి సూచించారు. అదేవిధంగా,యూనిఫాం స్టిచ్చింగ్ రెండో విడత పనులను త్వరగా పూర్తి చేయాలని వారు ఆదేశాలు జారీ చేశారు. ఎడపల్లి సెంటర్లో ఉన్న సమీనా బేగం టీఓటీ (ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్) సెంటర్ను సందర్శించి, ఆమెకు తగిన సూచనలు అందించారు. మార్కెటింగ్కు సంబంధించి,డీపీఎం కిరణ్ కుమార్ ఏటీఆర్లు, అంతర్గత ఆడిట్లు పూర్తయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు హేమలత, పాలకవర్గ సభ్యులు, మేరీమాత, సిబ్బంది కలిసి ఇద్దరు డీపీఎంలకు ఘనంగా సన్మానం చేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం కె. గంగారాం, మండల సమాఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (19-07-2025)_times of varha main (13-2).qxd 7/19/2025 6:52 AM Page 6

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

### ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దోహదపడేలా

### మెరుగైన శిక్షణ అందించాలని హితవు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాలిటెక్నిక్ కళాశాలలను శుక్రవారం బోధన్ శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రిన్సిపాల్స్, అధ్యాపకులతో సమావేశమై, ఒక్కో విభాగం వారీగా నమోదైన ఫలితాలను, అధ్యాపకుల ఖాళీలు, అవసరమైన మౌలిక సదుపాయాలు తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం తరగతి గదులు, వర్క్ షాప్ లను సందర్శించి, పనితీరును పరిశీలించారు. విద్యార్థిని, విద్యార్థులతో భేటీ అయ్యి, వారికి అందిస్తున్న శిక్షణ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. మెకానికల్, సివిల్స్ తదితర వర్క్ షాప్ లలో యంత్ర పరికరాల పనితీరు గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.., మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దోహదపడేలా విద్యార్థులకు నాణ్యతతో కూడిన శిక్షణ అందించాలని హితవు పలికారు. సాంకేతిక విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా వివిధ డిప్లొమా కోర్సులలో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తే, విద్యార్థిని, విద్యార్థులు చక్కటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. పూర్తి స్థాయిలో శిక్షణ పొంది, సాంకేతిక నైపుణ్యాన్ని ఏర్పర్చుకుంటే, యువత స్వయం ఉపాధి పొందేందుకు కూడా అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా బోధనా సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. పాలిటెక్నిక్ కాలేజీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూరుస్తూ, అవసరమైన బోధనా సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏవైనా లోటుపాట్లు ఉంటే, వాటిని సవరించుకుని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నిర్వహణను మరింతగా మెరుగుపర్చాలని సూచించారు.ప్రతిభను కొలమానంగా గుర్తిస్తూ సంస్థలు ఉపాధి కల్పిస్తున్నాయి..కలెక్టర్ కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ., నేటి పోటీ ప్రపంచంలో కేవలం ఉత్తీర్ణత సాధిస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని, ప్రతిభను కొలమానంగా గుర్తిస్తూ ఆయా సంస్థలు ఉపాధి కల్పిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించే పోటీ పరీక్షలలో సైతం నెగ్గుకురావాలంటే అత్యుత్తమ ప్రతిభను చాటాల్సిన ఆవశ్యకత నెలకొని ఉందన్నారు. డిప్లొమా కోర్సు పూర్తి చేసిన వెంటనే ఆయా సంస్థలలో ఉద్యోగ అవకాశాలు లభించేలా విద్యార్థిని, విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. డిప్లొమా అనంతరం పై చదువులు చదివే వారికి మంచి ప్లేస్ మెంట్ లతో కూడిన ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీలలో ప్రవేశాలు దక్కేలా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించాలని హితవు పలికారు. ఇకనుంచి తాను క్రమం తప్పకుండా ప్రతి మూడు మాసాలకు ఒకసారి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నిర్వహణ, ఫలితాల సాధనపై సమీక్ష జరుపుతానని కలెక్టర్ స్పష్టం చేశారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్స్, బోధనా సిబ్బంది ఉన్నారు.

## ‘అందరి సహకారం ఉంటేనే క్రీడారంగాభివృద్ధికి పునాది’

### డి వై ఎస్ ఓ (ఎఫ్ ఎస్ సి) బి. పవన్ కుమార్

### జిల్లా ప్రవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

అందరి సహకారం ఉంటేనే క్రీడారంగాభివృద్ధికి పునాదులు వేయవచ్చని జిల్లా యువజన క్రీడల అధికారి (ఎఫ్ ఎస్ సి) బక్కారి పవన్ కుమార్ అన్నారు. జిల్లా ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో సిఎస్జీవోస్ భవన్లో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన పవన్ కుమార్ కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన పవన్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో జిల్లా క్రీడా అభివృద్ధికి మీ అందరి సహకారం కావాలన్నారు. అందరి సహకారం ఉంటేనే జిల్లాలో క్రీడల అభివృద్ధికి పునాది వేస్తున్నట్లు ఉంటుందన్నారు. క్రీడల విషయంలో ఏ సమస్య ఉన్నా తన తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా క్రీడా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయిలో రాణించే విధంగా చేయటానికి వ్యాయామ ఉపాధ్యాయుల సహకారం ఎంతో ఉందని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తే జిల్లా అభివృద్ధికి తోడుపడుతామని సూచించారు. అనంతరం పవన్ కుమార్ దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించారు. బి. నరసయ్య, ఎస్జీఎఫ్ కార్యదర్శి నాగమణి, పేట టీ ఎస్ సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి, కార్యదర్శి మల్లేష్ గౌడ్, టీజీ పేట సంఘం అధ్యక్షుడు గోపిరెడ్డి, కస్తూరి శ్రీనివాస్, పీడీ అండ్ పిఈటి సంఘం అధ్యక్షుడు నాంచారి శ్రీనివాస్, కృష్ణంరాజు, జిల్లా ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు మొహ్మద్ అజ్మత్ ఖాన్, కార్యదర్శి మీసాల ప్రశాంత్, కోశాధికారి గంగా మురళి, వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీలు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, మురళి, మధు బాబు, గొట్టిపాటి నాగరాజు, శ్రీనివాస్, నిఖిల్, వినోద్ నాయక్, పరమ జ్యోతి, బాలు, శ్రీకాంత్, గజన్ లాల్, వినోద్ రెడ్డి, భాగ్య, కోటేశ్వర్, సంతోష్, గంగాధర్, వ్యాయామ ఉపాధ్యాయులు ఆనంద్, ప్రియాంక, భావన, లక్ష్మణ్, బాల్ రాజ్, ఎల్లయ్య, సూరజ్, శ్రీనివాస్, పండు, జగదీష్, వీజేష్, మహేష్, సాయిలు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక పక్కదారి పట్టిస్తున్న ట్రాక్టర్ లు పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు మంజూరు చేసిన ఇసుకను పక్క దారి పట్టిస్తున్న నాలుగు ట్రాక్టర్ లను బోధన్ తహసీల్దార్ విట్టల్ పట్టుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం కల్దుర్కి మంజీరా నుండి ఇసుక రవాణాకు అనుమతులు మంజూరు చేస్తుంది.లబ్ధిదారులకు తరలించవలిసిన ఇసుకను కొందరు అధిక ధరకు ప్రైవేట్ ఇళ్ల నిర్మాణానికి తరలిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ప్రైవేట్ ఇండ్ల నిర్మాణాలనికి ఇసుక తరపిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొచ్చి బోధన్ తహశీల్దార్ కార్యాలయంలో ఉంచారు.ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుకను పక్కదారి పట్టించే వారిపై కఠినచర్యలు ఉంటాయని తహసీల్దార్ హెచ్చరించారు.

## గవర్నమెంట్ స్కూల్స్‌పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

### పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్

### కోటగల్లి గర్ల్స్ హైస్కూల్ సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్యూ ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






ప్రభుత్వ స్కూల్స్ పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏ మాత్రం లేదని పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో కోటగల్లి ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గతంలో స్కూల్ విద్యుత్ తీగలను పట్టుకొని విద్యార్థి మరణించినా విద్యాశాఖ అధికారులకు నూతన భవనం నిర్మించాలన్న ధ్యాస రాలేదని నూతన బిల్డింగ్ నిర్మించాలని అన్నారు. 600 పైగా ఉన్న విద్యార్థులకు పాత బిల్డింగ్ లో రేకులు వేసి రెండు ఫ్యాన్స్ మాత్రమే ఉన్నాయని, రేకుల వేడికి అనేక మంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతూ క్లాసులు వినలేకపోతున్నారని, శిథిలావస్థలో ఉన్న ఏడు బాత్రూమ్ లు విద్యార్థులు అవస్థలు పడుతూ ఉపయోగిస్తున్నారని, యూనిఫామ్ ఒకటే జత వచ్చిందని, కొన్ని క్లాస్ రూమ్స్ లలో బెంచీలు లేక విద్యార్థులు నేలమీద కూర్చుంటున్నారని అన్నారు. వెంటనే బెంచీలు ఏర్పాటు చేయాలని,గ్రౌండ్ క్లిన్ చేయాలని, క్లాస్ రూమ్స్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, వేల కోట్లు ఉచిత పథకాలకు కేటాయిస్తున్నారు కానీ చదువుకునే విద్యార్థులకు సదుపాయాలు కల్పించడానికి బడ్జెట్ కేటాయించటం లేదని అన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలల నిర్వహణ సమయానికి రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. కార్తీక్, జిల్లా నాయకులు నిఖిల్ నగర నాయకులు సాయికిరణ్, దుర్గాప్రసాద్, వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఒకే రోజు ఏసీబీ చిక్కిన ఇద్దరు అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





జిల్లాలో ఒకే రోజు రెండు చోట్ల అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) దాడులు అధికారులు నిర్వహించారు. రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు ప్రభుత్వ అధికారులు లంచం తీసుకుంటూ పట్టు బడ్డారు. ఈ ఇద్దరూ సైతం కార్మిక శాఖ అధికారులు కావడం గమనార్హం. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో ఓ అవినీతి అధికారి ఏసీబీకి చిక్కారు. 50 వేల రూపాయలు లంచం తీసుకుంటూ అసిస్టెంట్ లేబర్ అధికారి రామ్మోహన్ పట్టుబడ్డారు. ఏసిబి డీఎస్పీ మధు ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతోంది. అదేవిధంగా జిల్లాలోని బెల్లంపల్లి సహాయ కార్మిక అధికారి కార్యాలయం పై సైతం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఓ మహిళ వద్ద నుండి 30 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా అసిస్టెంట్ లేబర్ అధికారి సుకన్య ను ఏసిబి అధికారులు పట్టుకున్నారు. ఈ మేరకు రెండు చోట్ల ఏసీబీ విచారణ కొనసాగిస్తున్నారు.

## గ్యాస్ ఏజెన్సీస్ డెలివరీ కార్మికుల పోరాటానికి ఏఐటీయూసీ మద్దతు

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గ్యాస్ ఏజెన్సీస్ డెలివరీ కార్మికుల పోరాటానికి ఏఐటీయూసీ మద్దతు ఇస్తున్నామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్యాస్ ఏజెన్సీ కార్మికులు నిర్వహించబోయే పోరాటానికి నిజామాబాద్ జిల్లా కుకింగ్ గ్యాస్ ఏజెన్సీస్ వర్కర్స్ యూనియన్ తరపున సంపూర్ణ సంఘీభావాన్ని తెలియజేస్తున్నామన్నారు. ప్రధానంగా గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఒక సిలిండర్ డెలివరీ చేయడానికి ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం 33 రూపాయల 43 పైసలు డెలివరీ చార్జ్ చెల్లించాల్సి ఉంటే గ్యాస్ ఏజెన్సీలు మాత్రం నయా పైసా చెల్లించకుండా ప్రజల దగ్గర ఎక్స్ట్రా డబ్బులు అడుక్కోమని పురమయిస్తూ కార్మికులను బిచ్చగాళ్ళుగా తయారు చేస్తున్నారన్నారు. పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించకుండా సిలిండర్లను డెలివరీకి ఉపయోగించే వాహనాలను సమకూర్చకుండా నిలువు దోపిడీ చేస్తున్నారని ఈ పద్ధతిని అరికట్టడం కోసం, రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి సన్నద్ధమవుతున్నామని నిజామాబాద్ జిల్లా కార్మికులు ఆ పోరాటంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు చక్రపాణి, జిల్లా కార్యదర్శి హనుమాన్లు, గ్యాస్ ఏజెన్సీస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సాయన్న, నయీమ్ పాల్గొన్నారు.

## సాగునీటి విడుదలకై రైతుల ఆందోళన...

### రోడ్డెక్కిన డి-46ఆయకట్టు రైతులు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజాంసాగర్ డి.46 కెనాల్ ఆయకట్టు రైతులు శుక్రవారం నిజామాబాద్-బోధన్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.తమ పంటలను కాపాడుకోవడానికి తక్షణమే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ,ఎడపల్లి మండలం సాటాపూర్ గేటు వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని ఆశించి రైతులు పెద్ద ఎత్తున పంటలు వేశారు. అయితే, ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులు కారణంగా తమ పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. డి.46కెనాల్ ద్వారా నీటిని విడుదల చేస్తేనే పంటలను కాపాడుకోవచ్చని,లేదంటే భారీగా నష్టపోతామని వారు తెలిపారు.ఈ ఆందోళనలో దుబ్బాతండా, భూలక్ష్మి క్యాంప్, పెంటాకలాన్, బర్దిపూర్, ఏఆర్పిక్యాంపు, అంబం, పెగడపల్లి, అంబేద్కర్ నగర్, రెంజల్, ఎడపల్లి గ్రామాలకు చెందిన సుమారు 200మంది రైతులు రాస్తారోకోలో పాల్గొన్నారు.తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించబోమని వారు స్పష్టం చేశారు.సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన విరమించాలని కోరారు.అయితే రైతులు ససేమిరా అనడంతో, పోలీసులు ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించారు.ఈ ఆందోళనతో నిజామాబాద్-బోధన్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రైతులు సాగునీటి విడుదలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చేవరకు రాస్తారోకో విరమించేది లేదని భీష్మించుకొని కూర్చోగా,ఇరిగేషన్ డీఈఈ అధికారులు స్పందించారు. రైతులు, అధికారులతో చర్చలు జరిపి నీటి విడుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ హామీతో రైతులు రాస్తారోకోను విరమించారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ముందుగా గుర్తిస్తే క్యాన్సర్‌ను నివారించవచ్చు

**క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించడం అభినందనీయం**

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

క్యాన్సర్ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తిస్తే దానిని సులువుగా నివారించవచ్చని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందుర్ క్యాన్సర్ హాస్పటల్ ఆవరణంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. అమెరికాలో వైద్య విద్య చదువుకున్న 12 మంది విద్యార్థులను అభినందించారు. ఇందుర్ క్యాన్సర్ హాస్పటల్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 250 మందికి ఎక్స్రే, ఈసీజీ, బ్లడ్ షుగర్, క్యాన్సర్ కు సంబంధించిన స్క్రీనింగ్ చేయడం అభినందనీయం అన్నారు.ఎవరైనా ముందుగా గుర్తిస్తేనే ఏ వ్యాధినైనా నివారించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ నడవడికను అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలు కాపాడుకునేందుకు వాహనాలు నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. చదువుకుంటే ఏదైనా సాధించవచ్చని సూచించారు. ప్రతి మనిషి ఏదో ఒక విధంగా సహాయం చేయాలని తెలిపారు. ఆ సహాయం వల్ల ఇతర కుటుంబాలకు ఎంతో ప్రయోజనం పొందుతుందని అన్నారు. అలాగే గ్రేస్ ఫౌండేషన్ ద్వారా పోలీసులందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామని తెలపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారులు శ్రీరామ్ అయ్యర్, జంపన్న వర్మ, శ్రీధర్ శేషాద్రి, రవీంద్రనాథ్ సూరి, డాక్టర్ చిన్నబాబు, డాక్టర్ ప్రతిమరాజ్, డాక్టర్ జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్ మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులు బోధన్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ ,ఏఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి మాట్లాడుతూ.. పెండింగులో ఉన్న సుమారు 8వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఫీజు బకాయిల చెల్లింపులో కేసీఆర్ ప్రభుత్వం అవలంబించిన నిర్లక్ష్య పద్ధతులనే కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించడం బాధాకరమన్నారు.వేల కోట్ల రూపాయల ఫీజులు బకాయిలతో ఇబ్బందులు పడుతున్న యాజమాన్యాలు, విద్యార్థుల వద్ద ఫీజు వసూళ్లకు పాల్పడుతున్నాయన్నారు. ఫీజులు కట్టలేని విద్యార్థులు,సర్టిఫికెట్లు అందక పై చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాలు, కేజీబీవీలు సమస్యలకు నిలయాలుగా మారాయన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు సౌకర్యాలు కల్పించకుండా ఫీజుల దోపిడికీ పాల్పడుతున్నాయన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలని డిమాండ్ చేశారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజుల బకాయిలను చెల్లించాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే పీడీఎస్ యు ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ 200 కోట్లు ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ విద్యార్థులకు వెంటనే పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు. అన్ని గురుకులాలు, కేజీబీవీలకు సొంత భవనాలు, ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛమైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి మౌలిక సౌకర్యాలను




కల్పించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లల్లో విద్యార్థుల డిమాండుకు అనుగుణంగా సీట్లను పెంచాలన్నారు. సొంత భవనాలు నిర్మించాలన్నారు. విద్యార్థులకు ఫ్రీ బస్ పాసులు ఇవ్వాలని, అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు గౌతం కుమార్, ఏఐఎఫ్డిఎస్ జిల్లా కన్వీనర్ మోసిన్, ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు నాగరాజు, పిడిఎస్ యు. జిల్లా నాయకులు నసీర్, సందీప్,సృజన్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు, పిడిఎస్ యు జిల్లా నాయకులు సాయినాథ్, శ్రీకాంత్,ఏఐఎస్బి జిల్లా నాయకులు శంకర్,రాజన్న, నాగరాజు, విద్యార్థులు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికే పొలంబాట : ఏడీ ప్రభాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి, విద్యుత్ ప్రమాదాల పట్ల అవగాహన కల్పించడానికి విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎడి ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా, ఏడీ ప్రభాకర్ ఆధ్వర్యంలో అధికారులు శుక్రవారం ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంపు గ్రామ శివారులో రైతులతో సమావేశ మయ్యారు.విద్యుత్ ప్రమాదాలపై అవగాహన, నివారణ చర్యలపై చర్చలో భాగంగా ఏడీ ప్రభాకర్ మాట్లాడుతూ... విద్యుత్ ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయని, భద్రతా చర్యల్లో నిర్లక్ష్యం, సరైన అవగాహన లేకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతు న్నాయని వివరించారు.ముఖ్యంగా గృహాల్లో నాణ్యమైన వైరింగ్ లేకపోవడం, నాసిరకమైన విద్యుత్ పరికరాలు వాడడం,మరియు వ్యవసాయ మోటార్ల స్టార్టర్ల వద్ద సరైన ఎర్తింగ్ వంటి భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం ప్రమాదాలకు దారితీస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు.ఈ ప్రమాదాలను నివారించడానికి చేపట్టిన "రైతు పొలంబాట" కార్యక్రమం మంచి ఫలితాలనిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యుత్ శాఖ చేపడుతున్న చర్యలు రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ పలు చర్యలు తీసుకుంటోందని ఏడీ ప్రభాకర్ తెలిపారు.వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయడం, ఒరిగిపోయిన స్తంభాలను మార్చడం, మరియు ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఉన్న సమస్యలను పరిష్కరించడం వంటి పనులు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. అంతేకాకుండా, ట్రాన్స్ఫార్మర్లపై టోల్ ఫ్రీ నంబర్ 1912 రాయించడం జరిగిందని, రైతులు తమకు ఏమైనా సమస్యలు ఎదురైతే ఈ నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు.అలాగే రైతులకు పలు ముఖ్య సూచనలు చేశారు. రైతులు తమ బోర్ మోటార్లకు కెపాసిటర్లను ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ సమస్యలు తగ్గుతాయని ఏడీ ప్రభాకర్ తెలిపారు.విద్యుత్ సమస్యలను రైతులు సొంతంగా పరిష్కరించుకోవడానికి ప్రయత్నించకుండా, వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియజేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈ కిషోర్, లైన్‌మెన్లు సత్యనారాయణ, పవన్, సాయిబాబా, గణేష్, మహబూబ్, మైమూద్, హైమద్, రాజయ్య, తోక రాజుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# సమస్త మానవాళికి ఆధారం భగవద్గీత

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమస్త మానవాళికి ఆధారం భగవద్గీత అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఈ నెల 18 నుంచి 24 వరకు భూమారెడ్డి కన్వెన్షన్లో ప్రముఖ ధార్మిక గురువు, ఆచార్య మహామండలేశ్వర శ్రీ స్వామి అవధేశానంద గిరిజీ మహారాజ్ చే బోధించబడుతున్న శ్రీమద్ భగవత్ కథ కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రముఖ ధార్మిక గురువు, ఆచార్య మహామండలేశ్వర శ్రీ స్వామి అవధేశానంద గిరిజీ మహారాజ్ వారి ఆధ్వర్యంలో భక్తిమయంగా శ్రీమద్ భగవద్గీత ప్రవచనం జరిగిందన్నారు. సమస్త మానవాళికి ఆధారం అయినా భగవద్గీత శ్లోకాల సారాన్ని, గీతా బోధనల ప్రాముఖ్యతను, ఆధ్యాత్మిక జీవన విధానాన్ని, ధర్మాన్ని అర్థమయ్యే విధంగా స్వామీజీ స్పష్టంగా వివరిస్తూ భక్తులను మంత్రముగ్ధులను చేశారన్నారు. గీత ప్రాముఖ్యతను భవిష్యత్తు తరాలకు అందించాలని అన్నారు. ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పవన్ కుమార్, సుశీల్ కుమార్ కేడియాను అభినందించారు.

# ఇందూర్ హైస్కూల్‌లో ఎన్‌సిసి సర్టిఫికేట్ల ప్రధానం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్







ఎన్.సిసి విద్యార్థులకు క్రమశిక్షణ,సమయపాలన అత్యంత ప్రాధాన్యమైన విషయాలని నిజామాబాద్ ఎన్.సి.సి బెటాలియన్ కమాండెంట్ కల్నల్ పి. విష్ణునాయర్ పేర్కొన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లిలో గల ఇందూర్ హైస్కూల్లో ఎన్.సి.సి విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా కల్నల్ విష్ణునాయక్ విష్ణు నాయక్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఎన్.సి.సి శిక్షణలో రాటుతేలి దేశానికి సేవలందించే విధంగా ఉండాలన్నారు. ఎన్.సి.సి విద్యార్థులు సైనికులుగా ఉజ్వల భవిష్యత్తును అందుకోవచ్చన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిశోర్ మాట్లాడుతూ..తమ పాఠశాలలో స్థాపించిన ఎన్.సి.సి యూనిట్ ద్వారా శిక్షణ పొంది అనేక మంది విద్యార్థులు భారత సైన్యంలోని మిలిటరి,నేవి ఫోర్స్ లలో దేశానికి సేవలు చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమాండెంట్ కల్నల్ విష్ణు నాయక్ చేతుల మీదగా 44 మంది కాడెట్‌లకు సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. అదే విధంగా కొత్త బ్యాచ్ కొరకు న్యూ ఎన్రోల్ మెంట్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించి, 50 మంది విద్యార్థులను ఎన్. సి.సి సిబ్బంది ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో,ప్రదా నోపాధ్యాయులు కె.యస్ రామారావు, సుబేదార్ అనుజ్ రాణ, బి హెచ్ ఎం సతీంధర్ జిత్, హవల్ దార్ శ్రీకాంత్, ఏఎన్ ఓ సాయిలు, పిఈటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్‌కు ఘన నివాళి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకుడు, విప్లవ వీరుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఎడపల్లి మండలం, పోచారం గ్రామంలో ఘనంగా నివాళులర్పించారు.అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు గుమ్ముల గంగాధర్ ఆధ్వర్యంలో ఎడపల్లి మండలం,పోచారం గ్రామంలో ప్రథమ వర్ధంతి సందర్భంగా స్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఆయన త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ.కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఒక క్రమశిక్షణ కలిగిన ఆదర్శమూర్తి అని కొనియాడారు. పార్టీ ఆదేశాలను శిరసావహించి, ఎక్కడికి వెళ్లమన్నా వెళ్లి పనిచేసిన గొప్ప త్యాగశీలి అని పేర్కొన్నారు. రాయల చంద్రశేఖర్ సుమారు 20సంవత్సరాల పాటు రహస్య జీవితం గడిపి, గిరిజనులు, ఆదివాసీలతో కలిసిమెలిసి వారి హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశారని గంగాధర్ గుర్తుచేశారు. ఒక గొప్ప విప్లవకారునిగా, కమ్యూనిస్టు యోధునిగా, విప్లవ నాయకునిగా తన చివరి శ్వాస వరకు అఖిలభారత ఐక్య రైతు సంఘం మార్గంలోనే పోరాటాలు నిర్వహించారని ఆయన తెలిపారు. కామ్రేడ్ చంద్రశేఖర్‌ను స్మరించుకోవడం బలమైన విప్లవ ఉద్యమాలను నిర్మించడమేనని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ విప్లవ స్ఫూర్తిని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం బోధన్ డివిజన్ నాయకులు కాశ. రవి, శ్రీపతి, మల్లేష్, గ్రామ సంఘ సభ్యులు సాకలి గంగారం, ఆనంద్, సంతోష్, రాజ్ కుమార్, అబ్రహం, గంగాధర్, శీను తదితరులు పాల్గొన్నారు.

# "ప్రశాంతమైన వాతావరణాన్ని దాడులతో విబేధాలు సృష్టించవద్దు"

**నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల**

**ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని కలిసిన బిగాల**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాజకీయంగా ప్రశాంతమైన వాతావరణాన్ని దాడులతో విబేధాలు సృష్టించవద్దని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ లో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నించడానికి పత్రికలు, టీవీ చానళ్ళు, న్యాయస్థానాలు ఉన్నాయి కానీ దాడులు సమంజసం కాదన్నారు. ఇలాంటి దాడుల సంస్కృతికి తెరలేపొద్దన్నారు. నిజామాబాద్ లో రాజకీయంగా ప్రశాంతమైన వాతావరణం ఉందని, దానిని దాడులతో విబేధాలు సృష్టించవద్దని చెప్పారు. ప్రశాంత్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిని పోలీసులు అరెస్టు చేసి కటిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డులు అప్రూవ్ చేయాలి

**సిపిఎం నగర కార్యదర్శి సుజాత ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులు వెంటనే అప్రూవ్ చేయాలని, అర్హులైన నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేయాలి సిపిఎం నగర కార్యదర్శి బెజగం సుజాత డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్యదర్శి సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల పొందాలంటే తెల్ల రేషన్ కార్డుతో ముడిపడి ఉంది కాబట్టి అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డు అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఎమ్మార్వో ఆఫీస్ ల వద్ద దళారులు మేము త్వరగా చేపిస్తామని డబ్బులు తీసుకుని ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇన్ని రోజులు వెబ్సైట్ వర్క్ ఆగిపోయిందని అధికారులు చెప్తున్నారని, దళారులు అధికారుల మధ్య లో ప్రజలు నలుగుతున్నారన్నారు. ఎలాంటి కారణాలు ఎదురైనా ఈ వంకతో రేషన్ కార్డుల వెబ్సైట్ ఆపేయకూడదు సిపిఎం కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు. లేదంటే నిరుపేదలకు రేషన్ కార్డులు వచ్చేంతవరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యవర్గ సభ్యులు కటారి రాములు, నగర కమిటీ సభ్యులు అనిత, నరేష్ పాల్గొన్నారు.

TIMES OF VARTHA (19-07-2025)_times of varha main (13-2).qxd 7/19/2025 6:52 AM Page 8



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలందరూ పని చేయాలని

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలందరూ పనిచేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కార్యాశాల నిర్వహించారు. ఈ కార్యశాలకు ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు అందరూ పనిచేయాలని సూచించారు. ఈసారి జిల్లా పరిషత్ లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఇప్పటివరకు చేసిన ప్రతి సర్వేలో జడ్పీటీసీ, ఎంపీటీసీ బిజెపి అధిక స్థానాలు గెలుపొందడం జరుగుతుందని అన్ని సర్వేలో తేలిందన్నారు. జిల్లాలలో స్థానిక సమస్యలను గుర్తిస్తూ జడ్పీటీసీ స్థాయిలో పాదయాత్రలు నిర్వహించాలి సూచించారు. మండలాల వారిగా కార్యశాల నిర్వహించి జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. పోలింగ్ బూత్ స్థాయి కార్యకర్తలతో గ్రామాలలో విజయ్ సంకల్ప సమ్మేళనం నిర్వహించాలన్నారు. ఈనెల 29, 30 తేదీలలో మహాసంపర్క అభియాన్ కార్యక్రమం నిర్వహించాలని, ఆగస్టు 1, 2, 3 తేదీలలో మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఆ సమస్యల పైన బైక్ ర్యాలీ నిర్వహించి మండలాధికారికి వినతి పత్రం సమర్పించాలన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో తెలిపే లక్ష్యంగా కార్యకర్తలు అందరూ నేటి నుంచి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా ప్రభారి కాంతారావు, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డి మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, పోతన్ కర్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'బోనాలు పండగతో ప్రకృతికి కృతజ్ఞత తెలపడం'

### నిజామాబాద్ రూరల్ మండల విద్యాశాఖ అధికారి సేవులా

**టైమ్స్ ఆఫ్ వార్త –నిజామాబాద్ సిటీ**



బోనాలు పండగ అంటే ప్రకృతికి కృతజ్ఞత తెలుపడం అని, ఎటువంటి క్షామాలు తలెత్త కుండా అందరూ క్షేమంగా ఉండాలని కోరుకోవడమే ఈ పండగ పరమార్థమని నిజామాబాద్ రూరల్ మండల విద్యాశాఖ అధికారి సేవుల అన్నారు. సారంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బోనాలు పండుగకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాలు తెలంగాణ రాష్ట్ర అధికార పండగని, పండగ విశేషాలను విద్యార్థులకు తెలియజేయడానికి ఇటువంటి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం డాక్టర్ సల్ల సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి పట్ల సమాజంలో అవగాహన కలిగించడం ఆ పరంపరను తరతరాలకు అందించడానికి దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు ప్రముఖ కవి ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ హైదరాబాదులో.. తెలంగాణలో ప్లేగు వంటి వ్యాధులు, వరదలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు రక్షణ కోరుతూ పెద్దమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ, పోచమ్మ వంటి గ్రామ దేవతలను పూజించేవారని, అప్పటినుంచి సంప్రదా యబద్ధంగా ఈ పండగ కొనసాగుతుందని, 600 ఏళగా ఈ సంప్రదాయం కొనసాగుతూ వస్తుందని తెలిపారు. బోనం అంటే భోజనం అని, బెల్లం అన్నం సమర్పించి అమ్మ వారిని కాపాడమని కోరుకుంటారని పండగ గొప్పతనాన్ని ఆయన వివరించారు. హసారంగాపూర్ గ్రామ పెద్దలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు,హొ గ్రామస్తులు బోనాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. గోపాల్, జావిద్, విద్యాసాగర్, డాక్టర్ గంగాధర్, ఘనపురం దేవేందర్, కృష్ణంరాజు, స్వరూప, సుజాత, అనిత, లలిత, శ్రీలత, అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు ఉజ్వల, గ్రామ పెద్దలు హనుమంతు, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్, వేముల రవి,హొఆంజనేయులు, నెహ్రూ నగర్ మాజీ సర్పంచ్ అమానుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నిఘా నేత్రాలను ప్రారంభించిన ఎస్. ఐ ఆంజనేయులు

### పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో ఎస్. ఐ కి సన్మానం

**టైమ్స్ ఆఫ్ వార్త–గాంధారి**



నారాయణగిరిలోని మార్కండేయ గుడిలో శుక్రవారం స్థానిక ఎస్సై ఆంజనేయులు నిఘా నేత్రాలను ప్రారంభించారు. పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఆలయంలో నిఘా నేత్రాలను ఏర్పాటు చేసినందుకు ఎస్సై పద్మశాలి కుల బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పద్మశాలి మండల అధ్యక్షుడు బండి రాజు మాట్లాడుతూ ఎస్సై ఆంజనేయులు మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ఐదు పథకాలను సాధించి జిల్లాకు పేరు తెచ్చారని కొనియాడారు. ఇటీవల జరిగిన కరీంనగర్ జోనల్ టు విభాగంలో మూడు స్వర్ణ పతకాలు, రెండు కాంస్య పతకాలు సాధించి జిల్లా మొత్తానికి గర్వకారణంగా నిలిచిన ఎస్సై ఆంజనేయులును పద్మశాలి కుల బాంధవులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గుంటుకు అశోక్, రాజు, మహేష్, కృష్ణ, రాజు, శివ, సత్యం, శీను, ప్రభు, ఇతర కుల సభ్యులు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలి

### సిపిఎం రాష్ట్ర నాయకులు ప్రసాద్ డిమాండ్

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

రైతాంగ సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని సిపిఎం రాష్ట్ర నాయకుడు ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ కావలసిన ఎరువులను సరిపడా సరఫరా చేయకపోవడంతో యూరియా తదితర ఎరువుల కొరకు ఫర్టిలైజర్ షాపుల ముందు ఎదురుచూడాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ఉండగా కేవలం లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఫలితంగా తమ పంటలను కాపాడుకోవడానికి ప్రైవేటు ఆశ్రయించే పరిస్థితి వస్తుందని, బ్లాక్ మార్కెట్లో మధ్య తరగతి రైతులు కొనుగోలు చేయలేక ఇబ్బంది పడుతున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు కొడతాను తీర్చటానికి వెంటనే కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని ఆయన కోరారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం హాలో మంది రైతుల రుణాలను మాఫీ చేయకపోవడంతో అధికారుల చుట్టూ ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ నాయకుల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం రైతులందరికీ రుణాలను మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ప్రజలను మభ్యపెట్టి తమ రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఎప్పుడు ఆలోచిస్తున్నారు తప్ప రైతుల సమస్యలను పట్టించుకోవటం లేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు, కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, పి. వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు కొండ గంగాధర్, నన్నే సాబ్, జంగం గంగాధర్, సుజాత, వేషాల గంగాధర్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.




## అమ్రాద్ జెడ్పిహెచ్ఎస్ లో బోనాల పండుగ



**టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్రాద్ లో ఘనంగా బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అమ్మవారికి బోనాలతో నైవేద్య, నూతన వస్త్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిలుమల సురేష్ సమర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయాలకు నిలువుటద్దమని, అందుకే యావత్తు తెలంగాణ ప్రజలు జరుపుకునే బోనాల పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ సమక్షంలో పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. తదనంతరం బోనాలతో ఊరేగింపు కొనసాగించి అమ్మవారికి సమర్పించారు. తర్వాత విద్యార్థిని విద్యార్థులతో ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఇందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు అమ్రాద్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్ట్ అండ్ కల్చర్ ఉపాధ్యాయుడు రమేష్, జలజ, నీరజ, వనిత, జ్యోతి, అనురాధ, రమేష్, సాయన్న పాల్గొన్నారు.

## "అందరూ బాగుండాలి - అందులో మేముండాలనే ఆకాంక్షతో బోనాలు"




### స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కల్చరల్**

ఆషాడ మాసంలో గోల్కొండ లోని జగదాంబికా ఆలయంలో ప్రారంభమయ్యే మొదటి బోనాల నుంచి లాలు దర్వాజా లో సమర్పించే చివరి బోనాలలో భాగంగా దేశంలోని ప్రజలందరూ బాగుండాలని–అందులో మేముండాలనే ఆకాంక్షతో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం బోనాల పండుగను నిర్వహిస్తున్నామని స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేది బోనాలని, ముఖ్యంగా వికలాంగుల మధ్య సేవలందిస్తున్నందున వారి కుటుంబాలు సైతం క్షేమంగా అమ్మవారి దయతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. శుక్రవారం నగరంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఆవరణంలో సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మొదట స్నేహ సొసైటీ ఆవరణలో డప్పులతో బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మ వారికి బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆడ పడుచులకు తాంబూళం అందజేసి ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. దీంతో స్నేహ సొసైటీ బోనాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. డప్పు చప్పుళ్లు, నృత్యాల నడుమ మహిళలు తలపై బోనాలు మోసుకుంటూ స్నేహ సొసైటీ నుంచి హౌసింగ్ బోర్డు కాలోనీ పోచమ్మ మందిరానికి ఊరేగింపుగా తరలివెళ్లారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ఒడిబియ్యం, వస్త్రాలు, నైవేద్యాలు సమర్పించారు. నిజామాబాద్ జిల్లా ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, మొక్కులు తీర్చుకున్నారు. జిల్లా ప్రజలు సుభిక్షంగా ఆనందోత్సహాల మధ్య ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరున్నారు. స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం బోనాల పండగ నిర్వహించడం ఎంతో శుభ సూచకమని, అమ్మవారి దయ వివిధ విభాగాలలో పనిచేస్తున్న సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు,అవరోధాలు లేకుండా ఎలాంటి మహమ్మారిలు రాకుండా చూడాలని కోరారు. సమృ ద్ధిగా వర్షాలు కురిసి సిరిసంపదలతో విరజిల్లాలని కోరుతూ అమ్మవారికి బోనాలను సమర్పించుకున్నారు. దేశ రైతులు, సైనికులతో పాటు ప్రజలందరూ సుఖసంతో షాలతో ఆయురా రోగ్యాలతో ఉండాలని, అందులో మనం ఉండాలని కోరు కున్నారు. బోనాలు కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్లు వంశీ ప్రియ, సుచి, ప్రశాంతిలు బోనాలు ఎత్తుకున్నారు. ఈ కార్యక్ర మంలో అందుల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, మానసిక దివ్యంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి,కోఆర్డినేటర్ కిర ణ్మయి,స్నేహ టీఐ ప్రోగ్రాం మేనేజర్ బాలరాజు, ట్రాంజెండర్ల నాయకులు జరీనా,గంగా,శ్యామల,ఆరతి,పాల్గొన్నారు. వీరితో పాటు స్నేహ టిఐ జిఎన్ఎమ్ కౌన్సిలర్ అవుట్ రీచ్ వర్కర్లు, ఫీల్ ఎడ్యుకేటర్లు, మహిళ సెక్స్ వర్కర్లు పాల్గొన్నారు.



## ఎడపల్లిలో మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత..

### కెనరా బ్యాంక్ కీలక సమావేశం...



**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**

ఎడపల్లి మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో జరిగిన కమ్యూనిటీ బేస్డ్ రికవరీ మేనేజ్‌మెంట్ సమావేశం మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక చేయూతనిచ్చే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సమావేశంలో ఎస్హెచ్జిలకు రుణాల పంపిణీ,నిలిచిపోయిన సంఘాల పునరుద్ధరణ, బీమా పథకాల అమలుపై ప్రధానంగా చర్చించారు.అధికారుల నివేదిక ప్రకారం, జూన్ నెలాఖరు నాటికి 79 సంఘాలకు రూ. 464.12 లక్షల రుణాల పంపిణీని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే, మండలంలోని ఆరు బ్యాంకుల ద్వారా 73సంఘాలకు రూ. 646.83 లక్షల రుణాలు అందించబడ్డాయని అధికారులు తెలిపారు.. ఇది నిర్దేశించిన లక్ష్యం కంటే ఎక్కువ రుణాలు పంపిణీ చేయబడినట్లు సూచిస్తుందని అన్నారు.సమావేశంలో నిలిచిపోయిన, బకాయిపడిన సంఘాలను, వృద్ధుల సంఘాలను పునరుద్ధరించే అంశంపై ప్రధానంగా చర్చ జరిగింది. దీని ద్వారా మరింత మంది మహిళలకు ఆర్థిక సహాయం అందించడానికి మార్గం సుగమం అవుతుందని,అలాగే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను అందరికీ చేరువ చేయాలని సమావేశంలో సూచించారు. మహిళా సంఘాల కార్యకలాపాలను సమర్థవంతంగా పర్యవేక్షించడానికి, అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి ప్రతినెలా తప్పనిసరిగా మహిళా సంఘాల సమావేశాలను నిర్వహించాలని సమావేశంలో పాల్గొన్న అధికారులు, బ్యాంక్ ప్రతినిధులు కోరారు. ఈ సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ ప్రసాద్ మదన్,ఏపీఎం కే గంగారాం,సీసీలు మధు,భాస్కర్,సంజు,రషీద్, వివోలు, తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
19-07-2025



# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు

- ఆలేరు నియోజకవర్గంలో 5,600 ఆహార భద్రత.. రేషన్ కార్డుల పంపిణీ
- ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి ప్రతినిధి ఖాజా భాయి



తమ ప్రభుత్వం అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రభుత్వ విప్ ,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ప్రకటించారు. యాదాద్రి భువనగిరి జిల్లా శుక్రవారం ఆలేరు నియోజకవర్గ స్థాయిలో యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్‌లో అహార భద్రత కొత్తరేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...ప్రజా పాలన లో భాగంగా అర్హులైన ప్రతి లబ్దిదారులకు ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 5,600 నూతన రేషన్ కార్డులను తమ ప్రభుత్వం మంజూరీ చేయడం జరిగిందన్నారు. 15,632 యూనిట్లు మొత్తం 18,640 మంది ఆలేరు నియోజకవర్గంలోని 36 వేల మందికి 6 కిలోల చొప్పున తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యంతో పేద వారు అన్నం తినకుండా బియ్యం దళారులకు అమ్ముకునేవారు, ఈ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన మేరకు పేద వారు కడుపునిండా అన్నం తినాలనే సంకల్పనతో ముఖ్యమంత్రి ఏ బియ్యం తింటున్నారో అదే బియ్యం ప్రతి పేదవారు సన్న బియ్యం తో కడుపునిండా తినాలని గొప్ప కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. పేదవారి సొంతింటి కల నెరవేర్చేందుకు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు, మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు జమ చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి సంక్షేమ పథకంలో మహిళలను భాగస్వామ్యం చేస్తుందన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మహిళలు కాంట్రాక్టర్ గా మారి నిర్మాణాలు చేపట్టారన్నారు. పలు అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, అద్దె బస్సులు, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి సంక్షేమ పథకాలు మహిళలకు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం అవడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మహిళ సంఘాల కి లోన్ భీమా, ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెల లోనే రైతులకు రైతు భరోసా ఇచ్చామన్నారు. భారతదేశంలోనే ఎక్కడలేని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. రైతులు సన్న రకం వడ్లు పండించిన వారికి రూ.500లు బోనస్ ఇచ్చామన్నారు. అవే సన్న బియ్యం రైస్ మిల్లులకు తరలించి అర్హులైన ప్రతి లబ్ధిదారులకు 6 కిలోల చొప్పున పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. గత ప్రభుత్వంలో కొత్తగా పెళ్లయిన, పిల్లలు పుట్టిన వారిని రేషన్ కార్డులు చేర్చాలంటే అనుమతించలేదని ఈ ప్రభుత్వం వచ్చినాక రేషన్ కార్డులో లబ్ధిదారులు నమోదుకు నిరంతర ప్రక్రియగా చేపట్టామన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఒక పండుగ వాతావరణంలో అమలవుతున్నా యన్నారు. అందులో భాగంగా ముఖ్యంగా మహిళలకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చి ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రేషన్ కార్డు అనేది ఒక చిరకాల కోరిక అని అన్నారు. రేషన్ కార్డులో కొత్తగా కుటుంబసభ్యుల పేరు నమోదు చేసుకోవాలన్న ప్రక్రియ గతంలో లేదని ఈ ప్రభు త్వం వచ్చాక కొత్త వారిని రేషన్ కార్డులు నమోదు చేయ డానికి నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం అందుబాటులోకి తీసు కొచ్చిందన్నారు. ప్రతి పేద వారు కడుపు నిండా సన్న బియ్యం తిన్నాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గొప్ప కార్యక్రమం చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతి దారులకు రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఉద్దేశం అన్నారు. జిల్లాలో 1/4 శాతం ఆలేరు నియోజకవర్గ లబ్ధిదారులకే కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎవరైతే తొందరగా పూర్తి చేసి గృహప్రవేశాలు చేపడుతారో వారికి ఆలేరు శాసనసభ్యులు నూతన వస్త్రాలు గొర్రె పొట్టేలు అందించడం ఎంతో అభినందనీయం అని అందుకు ప్రతి ఒక్కరు వారికి కృతజ్ఞతలు తెలుపాల్సిన అవసరం ఉందన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల లో భాగంగా అర్హులైన ప్రతి వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తదనుగుణంగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఇంకా ఎవరైనా కొత్తగా అప్లై చేసుకోవాలన్నా, కొత్తగా పెళ్లి అయిన వారు, నమోదు చేసుకోవాలన్న పిల్లల పేర్లు నమోదు చేసుకోవాలన్నా , ఇంకా ఎవరైనా చేసుకోపోతే ఎప్పుడైనా అప్లై చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,ఆలేరు ,మోత్కూరు మార్కెట్ కమిటీల చైర్మన్ లు ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి ,విమల వెంకటేష్,ఆర్డీఓ కృష్ణారెడ్డి,ఆలేరు నియోజక వర్గం తహసీల్దార్‌లు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు పాల్గొన్నారు.

## గాంధారిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో వనమహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలోని జువ్వడి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ మండల నాయకులు వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను తెలిపారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినయ్, భూమేష్, శ్యామ్, వెంకటరెడ్డి, మోహన్, మచ్చర్ల శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మసీదుల్లో 6 సీసీ కెమెరాల ఏర్పాటు

### శాంతి భద్రతల పెంపునకు ఎస్. ఐ ఆంజనేయులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రంలోని జామా మసీద్, కొత్త దర్గా మసీదులలో మొత్తం ఆరు సీసీ కెమెరాలను అమర్చారు. గాంధారి పోలీసులు ఇచ్చిన సూచనల మేరకు మసీదు కమిటీ సభ్యులు ఈ కెమెరాలను (ప్రతి మసీదులో 3 చొప్పున) ఏర్పాటు చేశారు.ఈ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్.ఐ. ఆంజనేయులు వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానం" అని అన్నారు. శాంతి భద్రతల పెంపునకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులైన ముస్తఫా, గౌస్ మదర్ తో పాటు ఇతర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో బాన్సువాడ నియోజక వర్గంలోని 66 మంది ముఖ్యమంత్రి సహాయ నిది (సీఎంఆర్ఎఫ్ )లబ్ధిదారులకు రూ 23,25,500/- ల చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల వివరాలు వివరించారు. మండలాల వారిగా సీఎం ఆర్ఎఫ్లబ్ధిదారులవివరాలుబాన్సువాడ గ్రామీణ మండలం 12 మంది సీఎం ఆర్ ఎఫ్లబ్ధిదారులకు రూ 3,39,500/.బాన్సువాడ మున్సిపాలిటీ 13 మంది సీఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు రూ 6,03,000/. బీర్కూర్ మండలం ఇద్దరు సీఎంఆర్ఎఫ్లబ్ధిదారులకు రూ 45,000/.నసురుల్లబాద్ మండలం 08మందిలబ్ధిదారులకు రూ 2,47,000/.మొస్రా మండలం ఒక్కలబ్ధిదారునికి రూ38,000/.చందూర్మం డలం 5గురు లబ్ధిదారులకు రూ 1,67,000/.వర్ని మండలం 06మందిలబ్ధిదారులకు రూ 2,69,500/. రుద్రుర్ మండలం ఒక్క లబ్దిదారునికి రూ 11,000/.కోటగిరి మండలం 9 మంది లబ్దిదారులకు రూ 3,31,500/ పోతంగల్ మండలం 08 మంది లబ్ధిదారులకు రూ 2,14,000/. మొత్తం నియోజక వర్గం లో 66 మంది సీఎం ఆర్ ఎఫ్లబ్ధిదారులకు రూ 23,25,500/ పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

## అమ్రాద్ పాఠశాలలో బోనాల పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల అమ్రాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అమ్మవారికి బోనాలతో నైవేద్య, నూతన వస్త్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిలుమల సురేష్ సమర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయాలకు నిలువుటద్దమని, అందుకే యావత్తు తెలంగాణ ప్రజలు జరుపుకునే బోనాల పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయసమక్షంలో పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. తదనంతరం బోనాలతో ఊరేగింపు కొనసాగించి అమ్మవారికి సమర్పించారు. తర్వాత విద్యార్థిని విద్యార్థులతో ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఇందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు అమ్రాద్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్ట్ అండ్ కల్చర్ ఉపాధ్యాయుడు రమేష్, జలజ, నీరజ, వనిత, జ్యోతి, అనురాధ, రమేష్, సాయన్న పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి న్యాయస్థానం ఒక రోజు జైలు శిక్ష విధించారని శుక్రవారం సీఐ వెంకటనారాయణ తెలిపారు.బోధన్ పట్టణంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మద్యం సేవించి వాహనం నడుపు పట్టుబడిన కోటగిరి మండలం సులేమాన్ నగర్ గ్రామానికి చెందిన పవన్ గౌడ్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరుపరచగా ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు సిఐ వెంకటనారాయణ తెలిపారు.

## దళితులపై జరుగుతున్న అన్యాయాల అన్యాయల వివక్ష పై సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దళితులపై జరుగుతున్న అన్యాయా లపై భిక్కనూరులో ఆదివారం సమావేశం నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఉంటుందని తెలిపారు. లైబ్రరీ డెవలప్మెంట్, కాలనీ అభివృద్ధి, దళితులపై జరుగుతున్న అన్యాలపై వివక్షలపై ఈ ప్రాంతంలో ఉన్నటువంటి సమస్యల మీద చర్చించుటకు మండల కేంద్రంలో వ పద్మశాలి సంఘ భవనంలో అధ్యక్షులు దుబాసి భాను ప్రకాష్ అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నారు. కాబట్టి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొత్తోల్ల గంగారం, అధ్యక్షులు కొత్తపల్లి మల్లయ్య ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల బాబు ,బామ్ సేఫ్ రాష్ట్ర అధ్యక్షులు దుబాసి నరేందర్, ఇతర జిల్లా కమిటీ సభ్యులు ఎస్సై, ఎమ్మార్వో ల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్లు తదితరులు హాజరవుతున్నారు.

## నేడే బాన్సువాడలో నూతన రేషన్ కార్డుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

19 జూలై 2025 శనివారం రోజున ఉదయం 10 గంటలకు,బాన్సువాడ రెడ్డి సంఘంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయసలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ,బాన్సువాడ నియోజక వర్గ బాన్సువాడ అర్బన్, రూరల్, బిర్కూర్, నసురులబాద్ మండలాల రేషన్ కార్డు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తారు. అందుకని ప్రజాప్రతినిధులు, అధికారులు, ముఖ్యనాయకులు,పాల్గొని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులు శుక్రవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

## జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులుగా పీట్ల శ్రీధర్....



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులుగా పీట్ల శ్రీధర్ ని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి కుంచాల ఏడుకొండలు.. జాతీయ గౌరవాధ్యక్షులు రూపంలోకనాథం తెలిపారు.నూతన జాతీయ ఉప అధ్యక్షులుగా ఎన్నికైన పీట్ల శ్రీధర్ మాట్లాడుతూ వడ్డెరలను ఎస్టి జాబితాలో చేర్చడానికి జాతీయ స్థాయిలో పోరాటం చేసి సాధిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని. వడ్డెర్ల స్థానిక సంస్థల ఎన్నికల పోటీ చేసి గెలుపొందాలంటే మనలో ఐకమత్యం ఉండాలన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర్ల ఉద్యమ చైతన్య యాత్ర నిర్వహిస్తానన్నారు. తన నియమకాన్ని కృషి చేసిన వడ్డెర సంఘం జాతీయ నాయకులకు, రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వడ్డెర సంఘం అభివృద్ధికి తన, మన ,ధన, రూపేనా అహర్నిశలు కృషి చేసి అభివృద్ధికి పాటుపడతానని ఆయన పేర్కొన్నారు.

## బీజేపీ కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలం దాస్ నగర్ లో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల మహిళా కళాశాలను బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఓబీసీ మోర్చ రాష్ట్ర ప్రతినిధి మాధాసు స్వామియాదవ్ ఆధ్వర్యములో బీజేపీ కార్యకర్తలతో కలిసి శుక్రవారం సందర్శించడానికి వెళ్లారు. పోలీసులు వీరిని మాక్లూర్ మండల బీజేపీ కార్యకర్తలను అడ్డుకున్నారు. దీనితో గేటు ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో తరుచుగా ఫుడ్ పాయిజన్ జరుగుతున్నదని గత వారంలో 8 మంది విద్యార్థులు చనిపోయారని. ఇది కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యమే అని అన్నారు. ప్రాణాలు కోల్పోయిన విద్యార్థి కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని అన్నారు. గురుకుల పాఠశాల కళాశాలలో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈయన వెంట మాక్లూర్ మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## దివ్యాంగుల కేంద్రం సందర్శించిన ఎస్ఈఆర్పి, డైరెక్టర్ గోపాల్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్



బిక్కనూరు మండలంలోని దివ్యాంగుల కేంద్రాన్ని గౌరవ ఎస్ఈ ర్ పి, డైరెక్టర్ గోపాల్ రావు సందర్శించడం జరిగింది. ఈ కేంద్రంలో గల పుస్తకాలను పరిశీలించి, దివ్యాంగుల విద్యార్థులు ప్రతిరోజు వచ్చే విధంగా చూడాలని సూచించడం జరిగింది. దివ్యాంగులు గల వారందరికీ సదరం సర్టిఫికెట్లు అందే విధంగా చూడాలి. పెన్షన్లు రానివారిని గుర్తించి దివ్యాంగులకు పెన్షన్లు వచ్చే విధంగా అవగాహన కల్పించాలి. దివ్యాంగులకు కావలసిన పరికరాలను గుర్తించి వారికి ఇప్పించాలి. ఈ కార్యక్రమంలో డి ఆర్డిఓసురేందర్ ,డీపీఎం శోభ రాణి , ఎపిఎం, శ్రీనివాస్ ,సిసిలు, ఎన్ హెచ్ సి,సిబ్బంది పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999

TIMES OF VARTHA (19-07-2025)_times of varha main (13-2).qxd 7/19/2025 6:52 AM Page 10



# పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

**పిచ్చి మొక్కలతో నిండిపోయిన డ్రైనేజీలు**
**దోమలతో విష జ్వరాలు సోకే ప్రమాదం**
**పట్టించుకోని అధికారులు**

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డిగ్రామంలో పారిశుద్యం అస్తవ్యస్తంగా తయారయింది. మురుగు కాలువలు పిచ్చి మొక్కలతో నిండిపోయి అద్వాన్నంగా తయారయ్యాయి. డ్రైనేజీల నుండి దుర్వాసన రావడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుద్ధ్య పనులు అస్తవ్యస్తంగా ఉండడంతో దోమలు విలయతాండవం చేస్తున్నాయి. పారిశుద్ధ్య లోపంతో ప్రజలకు శాపంగా మారిందని గ్రామస్తులకు ప్రత్యేక అధికారుల పాలనలో పడకేసింది తప్ప చేసింది ఏమీ లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు తీయించి, పిచ్చి మొక్కలకు గడ్డి మందు కొట్టాలని గ్రామస్థులను రోగాల బారిన పడకుండా చూడవలసిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు



## ట్రాన్స్కో జరా దేకో

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో అర్జునవాడ వాటర్ ట్యాంక్ దగ్గర చెట్లు విద్యుత్ స్తంభ పైన అల్లుకున్నాయి. దానివలన ప్రతిరోజు సాయంత్రం కరెంటు అంతరాయం కలుగుతుంది. ఎన్నిసార్లు చెప్పినా అధికారులు స్పందించలేకపోతున్నారు. సాయంత్రం కాగానే చీకటి ప్రదేశంలో ప్రజలకు ఇబ్బందులు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిఈ సమస్యలను తీర్చాలనిగ్రామస్తులు కోరుతున్నారు.

## ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్లు ప్రారంభం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025 -26 విద్యా సంవత్సరానికి బీఏ, బీకాం, బీఎస్సీ, డిగ్రీ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభమైనయని యూనివర్సిటీ యాజమాన్యం తెలిపింది. ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ, ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. అవసరమైన పత్రాలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసి నసురుల్లాబాదులోని ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు సమర్పించి ఆన్లైన్లో ఫీజు చెల్లించాలన్నారు. మరిన్ని వివరాల కొరకు కార్యాలయాలు పనిచేసే సమయంలో సంప్రదించాలని సూచించారు.

## జిల్లా స్థాయి స్విమ్మింగ్ ఎంపికలు పూర్తి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికల ప్రక్రియ పూర్తయింది. జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాంధారి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక్ నగర్ లోని అమ్మా వెంచర్లో గల ఎస్ ఆర్ కె స్విమ్మింగ్ పూల్ లో ఈ ఎంపికల ప్రక్రియ జరిగింది. ఇందులో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న స్విమ్మర్లను ఆయా వయోపరిమితులలో విభజించి పోటీలు నిర్వహించారు. ఇందులో మూడు గ్రూపులతోపాటు 9, 10 ఏళ్ల వయసు వారికి సైతం ఈ ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికల ప్రక్రియలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్విమ్మర్లను జిల్లా బృందానికి ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా బృందాన్ని రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు గడిల శ్రీరాములు, కార్యదర్శి మహిపాల్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, తుమ్మ శ్రీనివాస్, రాగిణి, డాక్టర్ ఖైసర్ తదితరులు రాష్ట్ర స్థాయికి ఎంపికైన స్విమ్మర్లను అభినందించారు.

## నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలి

**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కలిసిన బిఎల్పి జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఎడపల్లి మండలం జన్కంపేట్ గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకోని నివాసం ఉంటున్న అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డిని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం సబ్బని లత మాట్లాడుతూ జన్కంపేట్ గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకోని నివాసం ఉంటున్న అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వెంటనే ఆయన ఎడపల్లి తహసిల్దార్ కు ఫోన్ చేసి జన్కంపేట్ గ్రామంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం పరిశీలించి ఇళ్ల నిర్మాణం కోసం సర్వే చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థలో ఉత్తమ ఫలితాల అధ్యయనం

**పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ అధికారుల అధ్యయన బృందం పరిశీలన**

**రికార్డుల నిర్వహణ, ఆన్‌లైన్ ధాన్యం నామోదు , బియ్యం సేకరణ పై వివరించిన వినోద్ ట్రేడర్స్ రైస్ మిల్లు యాజమాని పసుపునూరి నాగభూషణం**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి ప్రతినిధి ఖాజా భాయి



తెలంగాణా రాష్ట్రంలో అమలౌతున్న ప్రజా పంపిణీ వ్యవస్థ (పి డిఎస్)లో ఉత్తమ ప్రమాణాలు, అధ్యయనం, అమలు జరుగుతున్న తీరును పరిశీలించడానికి, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆహార మరియు పౌర సరఫరా శాఖకు చెందిన ఉన్నత స్థాయి అధికారుల బృందం తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లాకు చేరుకున్నారు. ఈ బృందం తెలంగాణ ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ అమలు చేస్తున్న ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేసి వారి ప్రభుత్వానికి వారి నివేదిక అందిస్తుంది. ఈ బృందానికి శ్రీ ప్రణబ్ బిస్వాస్, ప్రత్యేక కార్యదర్శి (ఐ టిఆర్) అధికారులు నాయకత్వం వహిస్తున్నారు. ఆయనతో పాటు శ్రీ సుప్రతిమ్ లోధ్, సీనియర్ టెక్నికల్ డైరెక్టర్ (ఎం ఐ సి), సునయ్ కుమార్ గోస్వామి, సంయుక్త డైరెక్టర్ మరియు ఓ ఎస్ డి(ఐ టిఆర్), శ్రీ దేబమాల్యబసు, సంయుక్త డైరెక్టర్ మరియు ఓ ఎస్ డి (ఇ టిఆర్)లు వారి బృందంలో ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం పౌరసరఫరాల లో అనుసరిస్తున్న కీలక వ్యవస్థలపై అవగాహన కొరకు ఈ పర్యటనను ఉద్దేశ మని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పి డి ఎస్) నిర్వహణ, ధాన్యం సేకరణలో రాష్ట్రం అమలు చేస్తున్న విధానం, రవాణా వాహన లొకేషన్ ట్రాకింగ్ అమలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా వారు రాయగిరి లోని వినోద్ ట్రేడర్స్ మిల్లును సందర్శించి మిల్లింగ్ జరుగుతున్న తీరును , రికార్డ్ల నిర్వహణ, ఆన్లైన్లో ధాన్యం నమోదు, బియ్యం సేకరణ వంటి అంశాలను పరిశీలించారు. ఈ అధ్యయన పర్యటన లో యాదాద్రి భువనగిరి, జిల్లా మేనేజర్ డి. హరి క్రిష్ణ జిల్లా పౌరసరఫరాల అధికారి , యం. రోజా రాణి . రైస్ మిల్ యజమానులు, ఇతర పౌర సరఫరాల సిబ్బంది పాల్గొన్నారు.

## 450 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



నిజామాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన దాడుల్లో అక్రమంగా విక్రయిస్తున్న 450 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఇంచార్జ్ అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి. స్వప్న తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వి. సోమిరెడ్డి ఆదేశానుసారం ఖాజాబీ అలియాస్ అహ్మద్ బేగం అనే మహిళ ఇంటిలో ఎక్సైజ్ బృందం విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఈ సోదాలో లభ్యమైన 450 గ్రాముల ఎండు గంజాయిని, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు స్వప్న వెల్లడించారు. ఖాజాబీ అలవాటు పడ్డ ముద్దాయిగా గతంలో ఈమెపై పలు కేసులు నమోదు చేసినట్లు వివరించారు. గత సంవత్సరం నుంచి ఈమె రహస్యంగా ఎండు గంజాయిని విక్రయిస్తూ పట్టు పడకుండా వ్యవహరిస్తుందని స్వప్న తెలిపారు. ఈ సోదాలలో ఎస్ఐలు టి. నరసింహ చారి, బి. రామ్ కుమార్, హెడ్ కానిస్టేబుళ్లు పి. రాజన్న, జి. భూమన్న, ఎస్. శ్రీను ప్రసాద్, కానిస్టేబుల్ లు భోజన్న, హమేర్, శివ, గంగారాం, శ్యాంసుందర్, బి. సాయికుమార్, సుకన్య మంజుల ఉన్నారు.

## మూతపడినప్రభుత్వ పాఠశాలను ప్రారంభించిన మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూరు మండలంలోని మోటాట్ పల్లి గ్రామంలో 12 సంవత్సరాల క్రితం మూతపడిన ప్రభుత్వ పాఠశాల ఎట్టకేలకు శుక్రవారం ప్రారంభించారు. 2013 లో విద్యార్థులు లేక మూతపడిన పాఠశాల శుక్రవారం మండల విద్యాధికారిరాజాగంగారెడ్డి ప్రారంభంచేశారు. ఇటీవల గ్రామంలో 28 మంది విద్యార్థులను గుర్తించి ,పాఠశాలని పున: ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితులతో గ్రామదేవతలకు జలాభిషేకాలు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వర్షాభావ పరిస్థితులు అధిగమించి వర్షాలు సంవృద్ధిగా కురిసి, పాడి పంటలతో రైతులు, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామంలోని దేవతామూర్తులకు శుక్రవారం కోస్లీ గోదావరి జలాలతో జలాభిషేకం నిర్వహించారు. కోస్లీ లోని గోదావరి నుండి జలాలు తీసుకువచ్చి డప్పు వాయిద్యాల మధ్య గ్రామంలో ఉన్న దేవతామూర్తులకు జలాభిషేకం నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ... వర్షాకాలం ప్రారంభమై నెల నెల రోజులు కావస్తున్నా సరైన వర్షాలు కురవక పోవడంతో పంటలు వేసుకోవడానికి సాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, వేసిన పంటలు సైతం సాగు నీళ్లు లేక ఎండిపోయే పరిస్థితులు ఉన్నాయని, వరుణుడు కరుణించి వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలతో పాటు ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ గ్రామ పంచాయతీ మాజీ పాలక వర్గం,ఎంపిటిసి, గ్రామస్థుల ఆధ్వర్యంలో గోదావరి జలాలతో గ్రామంలో ఉన్న మహాలక్ష్మి, పోచమ్మ, కొండయ్య,దొడ్డి మైసమ్మ హనుమాన్ ఆలయాలలో దేవతలకు అభిషేకం నిర్వహించడం జరిగిందని అన్నారు. అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నామన్నారు.

## వైద్య సేవలు అందించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



భిక్కనూరు మండల కేంద్రం తో పాటు, బస్వాపూర్ లో గల ఆరోగ్య ఉప కేంద్రాలను శుక్రవారం ఎన్సీడీ జిల్లా కోఆర్డినేటర్ ఊహ శ్రీ సందర్శించారు .రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. ఎన్సీడీ స్క్రీనింగ్ కి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటిస్తూ, విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశ వర్కర్లుపాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
19-07-2025
11


# రావినూతల గ్రామ పంచాయతీ నిధులు స్వాహా !

- అధికారుల ప్రమేయం లేకుండా నిధులు దారి మళ్లింపు
- ఇష్ట రాజ్యాంగ వ్యవహరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి






టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మేజర్ పంచాయతీ అయిన రావినూతల గ్రామ పంచాయతీ బోనకల్ మండలానికి కూత వేటు దూరంలోఉంది. రావినూతల గ్రామ జనాభా 5000 పైగానే ఉంటుంది. అదే గ్రామపంచాయతీ అక్రమాల పుట్టగా తయారైంది. 15వ ఆర్థిక సంఘం నిధులు గోల్ మాల్ జరిగిన సంఘటన ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే గతంలో రావినూతల గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన వెంకటరమణ విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తూ 15వ ఆర్థిక సంఘం నిధులను అప్పటి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి భాతిక సురేష్ అనుమతి లేకుండా దుర్వినియోగం పాల్పడినట్లు తెలుస్తోంది. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండల పంచాయతీ అధికారి చేపట్టిన విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. గ్రామపంచాయతీల్లో గత 18నెలలుగా సర్పంచులు లేకపోవడం,ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది,ఆప్రత్యేక అధికారులు పాలన వారికీ మూడుపువ్వులు ఆరు కాయలుగా కొనసాగింది, పంచాయతీలకు సంబంధించిన ఎలాంటి ఖర్చు చేయాలన్నా ప్రత్యేక అధికారి,మండల పంచాయతీ అధికారి లు అనుమతి తప్పనిసరి అని తెలిసిన మొదటి లాగిన్ పంచాయతీ కార్యదర్శి మొబైల్ ఫోన్ నుండి వచ్చిన ఓటీపీ,అలాగే రెండవ లాగిన్ పంచాయతీ ప్రత్యేక అధికారి మొబైల్ ఫోన్కు వచ్చిన ఓటీపీని ఆధారంగా చేసుకుని పిఎఫ్ఎంఎస్ నిధులకు సంబంధించిన చెక్కులను దారి మళ్లించి తన ఇష్టానుసారంగా ఉద్దేశ పూర్వకంగానే దుర్వినియోగానికి పాల్పడినట్లు తెలుస్తోంది.ఈ నిధుల దుర్వినియోగంపై కార్యదర్శిపై విచరణ నిమిత్తం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని మండల పంచాయతీ అధికారి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులు పంచాయతీ కార్యదర్శి పై ఏ విధమైన చర్యలు తీసుకోనున్నారో వేచి చూడాల్సిందే..

# చిరునోముల గౌడన్స్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా అధికారిని



టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

రెక్కల పురుగులు ఇళ్ల మీదకు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సంఘటన మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో ఏర్పాటు చేసిన సివిల్ సప్లై గౌడన్స్ ని మంగళవారం జిల్లా అధికారిని తనిఖీ చేశారు. గత కొన్ని రోజులుగా గౌడన్స్ లో నిల్వ ఉంచిన బియ్యం పై పురుగులు చేరకుండా ఎలాంటి జాగ్రత్త లు తీసుకుపోవడం తో కొన్ని రకాల రెక్క పురుగులు చేరి అవి గ్రామంలో ఇళ్ళ మీదకు రావడం వలన ఇబ్బందులు కలుగుతుందని గ్రామ ప్రజలు గౌడన్ ఇంచార్జ్ కి ఎన్ని సార్లు తెలియచేసిన కానీ పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే లో ఫిర్యాదు చేయడం జరిగినది. ఫిర్యాదుకు స్పందించిన జిల్లా అధికారులు మంగళవారం గోడౌన్ తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో విపరీతంగా ఉన్న రెక్కల పురుగులకు జిల్లాఅధికారిని సైతం తట్టుకోలేక గోడౌన్ ఇన్చార్జి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెక్క పురుగుల నివారణకు రసాయనాలు పిచికారి చేయాలని గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గొల్లపల్లి మల్లేశ్వరరావు, మల్లాది లింగయ్య, కటారి నాగేశ్వరరావు, డోక్క భాస్కర్, గరపాకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లు బాబుకు..నిధులు రాహుల్‌కు..



(మొదటి పేజీ తరువాయి)..

కలిస్తే తప్పేంటని అన్నారు. లోకేశ్‌తో తనకు సత్సంబంధాలున్నాయని తెలిపారు. ఆరు గ్యారంటీలు మర్చిపోదామా.. 420 దొంగ హామీలు మర్చిపోదామా.. అని ప్రశ్నించారు. ముసలోళ్లకు ఇస్తనన్న రూ.4వేల పెన్షన్, రైతులకు ఇస్తానన్న బోనస్ మర్చిపోదామా అని ప్రశ్నించారు. 'దుబారులో ఎవడో చనిపోతే దాన్ని తనకు అంటగట్టడమేంటి.. రాష్ట్ర ముఖ్యమంత్రివా..? శవాల మీద పేలాలు ఏరుకునే దౌర్భాగ్యుడివా? అని తూలనాడారు.

# నా చొరవతోనే సిఎంల భేటీ

(మొదటి పేజీ తరువాయి)..




బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒకరకంగా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో విధంగా మాట్లాడుతుందని ఆయన విమర్శించారు. పాలసినీ తరచూ మార్చుకునే వారి వ్యాఖ్యలు స్థిరంగా ఉండవని అన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిన వ్యాఖ్యలను ఆయన చదివి వినిపించారు. 'పక్క రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవాలని మేము మొదటి నుంచి భావిస్తున్నాం, నేను స్వయంగా మహారాష్ట్ర వెళ్ళి అప్పటి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిసి, దశాబ్దాలుగా ఉన్న ఆంధ్రమహారాష్ట్రకు సంబంధించిన సమస్యకు పరిష్కారం కనుగొన్నాను, వివాదాలు పరిష్కరించుకోవడం వల్ల రెండు రాష్ట్రాలకు మేలు అని భావించాం, అదేవిధంగా గోదావరి, కృష్ణా నదీ జలాల విషయంలో రెండు రాష్ట్రాలకు మేలు జరిగేలా వ్యవహరిద్దాం..' అని కెసిఆర్ అన్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా తమకు భేషజాలు లేవు, బేసిన్ల గొడవలు లేవు, అపోహలు అవసరం లేదు, వివాదాలు కావాలనుకుంటే మరో తరం వరకు కూడా నీళ్ళు ఇవ్వలేం, కెసిఆర్, జగన్ వ్యక్తిగతంగా ఆలోచించరు, ప్ర జలు మమ్మల్ని నమ్మి ఓట్లు వేశారు, వారికి మేలు చేయడమే మా ఇద్దరి బాధ్యత .. అని కూడా కెసిఆర్ అన్నట్లు ఆయన వివరించారు. కాజిపేట కోచ్ ప్యాక్టరీ సమస్య పరిష్కార దశలోకి వచ్చిందని ఆయన చెప్పారు. పలు రాజకీయ పార్టీలు పలు పర్యాయాలు పార్లమెంటులో ఈ అంశాన్ని ప్రస్తావించాయని ఆయన గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని కాజిపేట రైల్వే జంక్షన్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు భూమి పూజ చేశారని, అరవై, డ్బ్బై శాతం పనులు పూర్తి కావచ్చాయన్నారు. తెలంగాణలో యూరియా కొరతలేదని కిషన్ రెడ్డి తెలిపారు. దీనిపై అనుమానాలు అవసరం లేదన్నారు. కొరత లేకుండా కేంద్రం చర్యలు చేపట్టింది.

## గుట్టకు ట్రైన్ విస్తరణ పనులు..

యాదగిరిగుట్ట వరకూ 330 కోట్ల రూపాయలతో రైలు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. కొమురవెల్లి మల్లన్న ఆలయానికి హైదరాబాద్ నుంచి వెళ్ళే నేపథ్యంలో అక్కడ కొత్త రైల్వే స్టేషన్ నిర్మాణం చేపట్టినట్లు ఆయన చెప్పారు. వచ్చే జనవరిలో కొమురవెల్లి స్టేషన్‌ను పూర్తి చేసి మల్లన్న స్వామికి అంకితం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. శంషాబాద్ తరహాలో రూ.720 కోట్ల రూపాయలతో సికింద్రాబాద్ స్టేషన్‌ను ఆధునీకరించనున్నట్లు వివరించారు.

# రాబోయే రెండున్నరేళ్లలో 41 వేల కొలువుల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)..



కేసీఆర్ కూడా ఉమ్మడి పాలకుల కంటే ఎక్కువ ద్రోహం చేశారని మండిపడ్డారు. రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని, కానీ, లక్ష కోట్లు ఖర్చు చేసి కూలేశ్వరం కట్టారని విమర్శించారు. పాలమూరు ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులకు ఎన్ని వందల కోట్లు అవసరమైనా డిసెంబర్ 9లోపు మంజూరు చేసి.. రెండున్నరేళ్లలోపు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. తాము ఒకే విడతలో 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, కేసీఆర్ తన రెండు హయాముల్లో కలిపి16 వేల కోట్లను కూడా నాలుగు విడతల్లో చేశారని, అవి వడ్డీకి కూడా సరిపోలేదని ఎద్దేవా చేశారు. సెల్ఫీలు దిగడం.. సెల్ఫ్ డబ్బాలు కొట్టుకోవడం తప్ప ఆడబిడ్డల కోసం కేటీఆర్ చేసింది ఏమీ లేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. తాము హైటెక్ సిటీ పక్కనే ఉన్న శిల్పారామం వద్ద మూడున్నర ఎకరాల స్థలం కేటాయించి 150 షాపుల్లో మహిళలు తాము తయారు చేసుకునే ఉత్పత్తులను విక్రయించుకునేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. 2035 నాటికి ట్రిలియన్ ఎకానమీగా తెలంగాణను మార్చాలంటే కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని, ఇందిరా మహిళా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆర్టీసీ బస్సులు కొనివ్వడం, 1000 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల బాధ్యతలు ఇవ్వడం, యూనిఫాంలు కుట్టించడం, రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వడం అందులో భాగమేనని అన్నారు.

## రెడ్డి బిడ్డ అయి ఉండి బీసీల తరఫున పని చేస్తున్నారు: మంత్రి వాకిటి

వెనకబాటులో ఉన్న వర్గాలకు ఆర్థిక, రాజకీయ, విద్య రంగాల్లో అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో బీసీ కులగణన చేశారని, రెడ్డి బిడ్డ అయి ఉండి రేవంత్ రెడ్డి బీసీల తరఫున పనిచేస్తున్నారని మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్యానించారు. వరి వేస్తే ఉరి అన్న నాటి నుంచి ఇప్పుడు గిట్టుబాటు ధరతోపాటు బోనస్ ఇస్తున్నామని, పండుగలప్పుడు తినే సోనామసూరి సన్న బియ్యాన్ని ప్రతిరోజు పేదలు తినేందుకు ఇస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 22 మంది ముఖ్యమంత్రులు కలిసి రూ.75 వేల కోట్ల అప్పు చేస్తే కేసీఆర్ ఒక్కరే పదేళ్లలో రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారని, పైగా తాము అభివృద్ధి చేస్తుంటే దాన్ని చూడలేక దుఃఖం వస్తోందని వరంగల్ సభలో వ్యాఖ్యానించారని కేసీఆర్‌పై మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. ఎన్నికల ముందు పాలమూరు- రంగారెడ్డిలో ఒక్క మోటార్ ఆన్ చేశారని, కాల్వలు నిర్మించకుండా ప్రచారం పొందేందుకు ప్రయత్నించారని విమర్శించారు. తొమ్మిదేళ్లలో వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదని, వడ్డీ చెల్లింపులు చేయలేదని, తాము వడ్డీ లేని రుణాలు ఇస్తూ బీమా భద్రత కూడా కల్పిస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. వర్గీకరణ చేశామని, 60 వేల ఉద్యోగాలు ఇచ్చి సాధికారత, సమన్యాయంతో పని చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలో ఆర్థిక, సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చింది కార్ల్ మార్క్స్ అయితే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణతో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని సమర్థంగా అమలు చేస్తున్నది సీఎం రేవంత్ అని ఎంపీ మల్లు రవి అన్నారు.

## రాయలసీమ లిఫ్టును రద్దు చేయండి

"ఏపీ సీఎంకు విజ్ఞప్తి చేస్తున్నా. మీరు సీఎంగా ఉన్నప్పుడు కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలు చేపట్టారు. గతంలో పాలమూరు జిల్లాను దత్తత తీసుకున్నారు. ఇప్పుడు అదే పాలమూరు జిల్లాకు అన్యాయం చేసే రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయండి. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి నినాదం ఇచ్చే మీరు ఉదారంగా వ్యవహరించండి. మీ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులకు మీరే అడ్డుపడొద్దు. బాధ్యతగా ఉండి మమ్మల్ని బతకనివ్వండి" అని చంద్రబాబుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాయలసీమ లిఫ్టును రద్దు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని, వినకపోతే పోరాటాలు చేస్తామని, అందుకు తాను బాధ్యత తీసుకుంటానని, తమ రక్తంలోనే పోరాటం ఉందని స్పష్టం చేశారు.

# ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన కిన్నెర యాకయ్య


మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



చిన్నగూడూరు మండల ఎంపీడీవోగా కిన్నెర యాకయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నర్సింహులపేట నుండి ఆయన బదిలీపై వచ్చారు.గతంలో ఇక్కడ పనిచేసిన రామారావు రిటైర్మెంట్ అయ్యారు.ఈ సందర్భంగా కిన్నెర యాకయ్య మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు మండల పరిషత్ గ్రామపంచాయతీ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ , సూపర్డెంట్, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన మీర్జా మున్వర్ బేగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



మహబూబాబాద్ జిల్లా గంగారం మండల ఎంపీడీవోగా మీర్జా మున్వర్ బేగ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీర్జా మున్వర్ బేగ్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు మండల పరిషత్, గ్రామపంచాయతీ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ , సూపర్డెంట్, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ పనితీరు భేష్: సిపిఐ నారాయణ

రెండు రాష్ట్రాలు వివాదరహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలి

కేంద్ర జలశక్తి శాఖ సమావేశాన్ని స్వాగతిస్తున్నా

బనకచర్లపై తొలుత మాట్లాడింది నేనే

టిఆర్ఎస్ బిఆర్ఎస్‌గా మారినప్పుడే తెలంగాణ సెంటిమెంట్ పోయింది : సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి అన్యాయం చేయడం లేదని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ కితాబిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రజలచేత ఎన్నుకోబడిన నేత అని అన్నారు. ఆయన నామినేట్ చేయబడిన వ్యక్తి కాదని నారాయణ పేర్కొన్నారు. కేంద్ర జలశక్తి శాక ఇరు రాష్ట్రల సీఎంలతో సమావేశం నిర్వహించడంపై నారాయణ శుక్రవారం స్పందించారు. ఈ సమావేశాన్ని తాను స్వాగతిస్తున్నానని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిని విమర్శిస్తూ రాజకీయాలు చేయాలనుకోవడం సరికాదని అన్నారు. నీళ్లను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం, తల్లిని అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం వంటిదేనని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఎన్నో ఏళ్లుగా పంచాయితీ కొనసాగుతూనే ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనచర్ల ప్రాజెక్టు నిర్మాణంపై తానే తొలిసారి స్పందించానని అన్నారు. ఈ ప్రాజెక్టు గురించి చంద్రబాబు కొంచెం అతిగా మాట్లాడారని విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండానే బనకచర్లను తెరపైకి తెచ్చారని నారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. తొలుత పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఆయన చంద్రబాబుకు సూచించారు. బనకచర్ల ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టు కాదని పేర్కొన్న నారాయణ ఇది రూ.80 వేల కోట్ల ప్రాజెక్టు కాదని, దాదాపుగా రూ.2 లక్షల కోట్లు వ్యయం అవుతుందని పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు వివాద రహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని హితవు పలికారు. తెలంగాణలో ప్రతి అంశంపై ప్రధాన ప్రతిపక్షం సెంటిమెంట్లతో రెచ్చగొడుతోందని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా మారిన తర్వాత తెలంగాణ సెంటిమెంట్ అనేది ఎగిరిపోయిందని అన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066